నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 18 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

గొర్రెల పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ ములుగు: మండల పరిధిలోని అచ్చాయిపల్లి మామిడియాల గ్రామాలలో గొర్రెలను ఆదివారం మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్ పాషా పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి యాదవులకు పెద్దపీట వేశారని గొల్ల కురుమలకు ఉపాధి కల్పించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట యాదవ సంఘం జిల్లా కార్యదర్శి కూచారం నూనె వెంకటేష్ యాదవ్, రవీందర్ యాదవ్ ములుగు మండల్ ఎంపీపీ లావణ్య అంజన్న గౌడ్ ములుగు మండల్ జడ్పిటిసి అర్జున్ గౌడ్, వర్గల్ మండల్ జడ్పిటిసి బాలు యాదవ్ క్షీరసాగర్ ఎంపీటీసీ మమత బాల్రెడ్డి ఎంపీటీసీల పురం అధ్యక్షులు లింగారెడ్డి ఐలేష్ యాదవ్ ములుగు మండల్ యాదవ సంఘం విభజన విభాగం అధ్యక్షులు మల్లంపల్లి చంద్రం యాదవ్ కొట్టాల బాబు యాదవ్ వైస్ ప్రెసిడెంట్ ఒంటిమామిడి సర్పంచ్ హంస మహేష్ యాదవ్ కొట్టాల మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్ లక్ష్మక్కపల్లి మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్ నాగిరెడ్డిపల్లి నరసింహారెడ్డి వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి నిమ్మకాయల గణేష్ యాదవ్ బైలంపూర్ మహేష్ యాదవ్ నర్సాపూర్ బాపిరెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉపాధ్యాయ బదిలీలు



నవ తెలంగాణ - సిద్దిపేట: జిల్లాలో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు కొనసాగుతున్నాయని గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఆప్షన్స్ వరకు పూర్తయిందని, ఈరోజు సాయంత్రం బదిలీ ఉత్తర్వులు వెలువడుతాయని, బదిలీలు, పదోన్నతులు సజావుగా సాగడానికి ఉపాధ్యాయులంతా సహకరించాలని పి ఆర్ టి యు సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, ప్రధాన కార్యదర్శి ముల్లుగారి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలకు కోర్టులకు వెళ్లకూడదని, 8 సంవత్సరాలుగా పదోన్నతులు లేక సీనియర్లు రిటర్ అయ్యే అవకాశం ఉందనీ, కాబట్టి ఉపాధ్యాయుల అంతా సహకరించి బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. డిఇవో క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు జిల్లా శాఖ సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నీలం శ్రీనివాస్, పల్లె శ్రీనివాస్ గౌడ్, కత్తుల బాపురెడ్డి, రామచంద్రారెడ్డి, పార్థసారథి, జంగ శ్రీనివాస్ రెడ్డి, మురికి రాజిరెడ్డి, పుల్లూరు త్యాగరాజు, కొండల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాటవారసులు కమ్యూనిస్టులే











- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ చుక్క రాములు
- కేవల్ కిషన్ సమాధి వద్ద తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ ముగింపు బహిరంగ సభ

నవతెలంగాణ- చేగుంట

'పేదల కోసం పనిచేసి తహసీల్దార్ ఉద్యోగం వదిలేసి పెత్తందారి, జమీందార్, జాగిర్దార్ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, తన సొంత భూమిని పంచిన చరిత్ర కేవలం కిషన్‌దని, నిజమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటవారసులు కమ్యూనిస్టులే అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ చుక్క రాములు అన్నారు. చేగుంట మండలం పోలంపల్లి గ్రామ సమీపంలో పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం అధ్యక్షతన వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ ముగింపు బహిరంగ సభ కేవల్ కిషన్ సమాధి వద్ద ఆదివారం ఏర్పాటు చేసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నాడని జర్నలిస్టు సోయాబుల్లాఖాన్ రెండు చేతులను నైజాం రాజు నరికి చంపేశాడని గుర్తు చేశారు. నాడు భారతదేశం ఆంగ్లేయులు పాలనలో, రాష్ట్రం నిజాం పాలనలో ఉన్నదని చెప్పారు. దొరలు, భూస్వాములు, జమీందార్, జాగిర్దార్, దేశ్‌ముఖ్‌ల చేతిలో బంధీఅయిన భూములన్నీ వీరి పేర్ల మీద ఉండేవన్నారు. రైతులు వీరి వద్ద కౌలుకు తీసుకొని సాగు చేసుకునేవారన్నారు. పంటలు పండినా, పండకపోయినా వారికి శిస్తు కట్టకపోతే రైతులను చిత్రహింసలు పెట్టేవారిని, భారతదేశంలో రైతులు 70 శాతం మంది వ్యవసాయం మీదనే ఆధారపడి బతికే వాళ్లన్నారు. ప్రజల మీద పెత్తనం చేసేవారు నైజాం ఏజెంట్లు జమీందారు జాగీర్ దార్, దేశ్ముఖ, భూస్వాములని, కులవృత్తులతో వ్యక్తి చాకిరి చేయించారని తెలిపారు. మహిళలపై దాడులు కూడా చేశారన్నారు. ఆనాడు వెటిచాకిరిపై చాకలి ఐలమ్మ సాయిధ పోరాటంలో పాల్గొన్నదని గుర్తు చేశారు. దొరలకు వ్యతిరేకంగా ఎదురుతిరిగిన ఘనత చాకలి ఐలమ్మదన్నారు. దొరల పక్కన నైజం పాలకులు ఉంటే, రైతులు ప్రజల పక్షాన ఎర్రజెండా ఉందన్నారు. నిజాం రాజు లొంగిపోయిన తర్వాత రాజ ప్రముఖ, రాజధర్పణం, నీ ఆస్తి నీకు ఇస్తాననడం సిగ్గుచేటన్నారు. 'లొంగిపోయిన రాజును బందీఖానాలో పెట్టాలని, అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ నరేంద్ర మోడీ ధరలు పెంచి పేదల ఉసురు పోసుకుంటున్నారని అన్నారు. అనిల్‌అంబానీ, ముఖేష్ అంబానీ సుసంపన్నులకు వత్తాసు పలికి దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్నారని తెలిపారు. డబుల్ ఇంజన్ మణిపూర్‌లో అన్ని దాడులు జరుగుతున్నా ఇప్పటివరకు అక్కడకు పోయిన పాపాన లేదన్నారు. ఆడపడుచులపై జరుగుతున్న అగాయిత్యాలను చూస్తున్నాడు తప్ప నోరు మెదపలేని నరేంద్ర మోడీ తోలుబొమ్మలను చూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దళితులకు మూడెకరాల భూమి, డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు, రాష్ట్రం వస్తే ఇంటింటికీ కొలువులు ఇస్తానని, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రతకు ఎర్రజెండనే ముందుండి సహకరించిందన్నారు. జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం మాట్లాడుతూ పేదల కోసం తమ సొంత భూమిని పంచిన కామ్రేడ్ కేవల్ కిషన్ అని, కొంతమంది భూస్వాములు, గుండాలు మాసైపేట నుండి లూనాపై తిరిగి వస్తుండగా పోలంపల్లి శివారు వద్ద లారీతో కేవల్ కిషన్‌ను గుద్ది చంపేశారని, పేదల కోసం పని చేసిన కేవల్ కిషన్ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మహేందర్ రెడ్డి, కే.మల్లేశం, బస్వరాజ్ జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీ నారాయణ, సంతోష్, నాగేందర్ రెడ్డి, గీత నాయకులు బాలమని, మల్లేశం, షౌకత్, ప్రవీణ్, అజయ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

రాచరిక గడీలను బద్దలు కొట్టి గ్రామ స్వరాజాలను నిర్మించిన చరిత్ర ఎర్రజెండాది

నవతెలంగాణ-సదాశివపేట : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. వీరతెలంగాణ పోరాట వార్షికోత్సవాల్లో భాగంగా సదాశివపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి జయరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను నిర్వహించామన్నారు. కాగా నాడు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోనే తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం సాగిందన్నారు. అనేక గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలను స్థాపించారన్నారు. పేదలకు భూములు పంచారని.. దున్నేవారికే భూమి అనే నినాదం తీసుకువచ్చి.. పీడిత ప్రజలకు ఎర్రజెండా అండగా నిలిచిందన్నారు. అలాంటి పోరాటాన్ని నేడు ముస్లిం, హిందువుల మధ్యన జరిగిన పోరాటంగా బీజేపీ విష ప్రచారం చేస్తున్నదని.. దీన్ని వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అనేకమంది ఎర్రజెండా ముద్దుబిడ్డలు ప్రాణాలర్పించారన్నారు. కానీ నేడు విలీన, విమోచన దినమని ఓట్ల రాజకీయం చేస్తున్న పాలకులకు గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజల మధ్య మతపరమైన విభజన సష్టించి రాజకీయ లబ్ధి పొందెందుకే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగు పులుముతున్నారన్నారు. తెలంగాణ ప్రజలు చైతన్యం ప్రదర్శించి.. ఐక్యంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఎత్తుగడల్ని ఓడించాలన్నారు. పార్టీ సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్, నాయకులు అనిల్, భూషణం, ఆంజనేయులు, అఖిల్, సిద్దిరామయ్య, స్వామి పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలు నిర్మిస్తాం

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: నాడు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండా సాగించిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాధించిన విజయాలు నేటికీ ప్రజలకు హక్కులు కల్పించబడ్డాయని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన జరిగింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నేటి సిద్దిపేట జిల్లాలోని అనేక ప్రాంతాలలో నాటి తెలంగాణ సాయుధ పోరాట కేంద్రాలుగా ఉన్నాయన్నారు. ధూల్మిట్ట మండలం బైరాన్ పల్లి గ్రామంలో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఒకేరోజు 116 మంది అమరులయ్యారని గుర్తు చేశారు. గ్రామాన్ని ఒకేసారి రజాకార్లు చుట్టుముట్టి దాడి చేస్తే ప్రజలందరూ ఐక్యంగా కుల మతాలకు అతీతంగా బైరాన్ పెల్లి బురుజు వద్దకు చేరి బురుజును కేంద్రంగా చేసుకొని రజాకార్ల దాడిని తిప్పి కొట్టారని, ప్రాణాలు పోయినా సరే ఎత్తిన ఎర్రజెండా దించమని భూస్వామ్య విధానం రద్దు కావాలని, వెట్టి చాకిరి మటుబెట్టాలని, దున్నేవానికి భూములు కావాలని పోరాడి నేలకొరిగారని, అమరులైన వారి శవాల చుట్టూ మహిళలను బట్టలు విడిపించి బతుకమ్మ లాడించి రచకారుల పైశాచిక ఆనందం పొందారని అన్నారు. మాన ప్రాణాలు పోయినప్పటికీ పోరాటం సాగించారని తెలిపారు. ధూళిమిట్ట, కూటిగల్ బెక్కల్ గ్రామాలతో పాటు మద్దూరు మండలంలోని అనేక గ్రామాలలో దొరలు భూస్వాములు రజాకార్లు, నైజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించి రజాకార్ మూకలను తరిమికొట్టారన్నారు. చేర్యాల మండలం నాగపురి శభాష్ గూడెం గ్రామాలలో భూస్వాములు కమ్యూనిస్టులను బంధిస్తే శభాష్ గూడెం బురుజు పైనుంచి దూకి ప్రాణాలను కాపాడుకొని ప్రజలను ఐక్యపరిచి పోరాటం సాగించారన్నారు. హుస్నాబాద్ మహ్మదాపురం గుట్టల్లో భూస్వాములకు, నైజా పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాధించిన యోధులను నమ్మించి కాల్చులు జరిపి పొట్టన పెట్టుకున్నారని అనేక మంది వీరులు నేలకొరిగారని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లాలో అనేక ప్రాంతాల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగించి విజయం సాధించారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆంధ్ర మహాసభ మొట్టమొదటి ఏర్పాటు సమావేశం జరిగిందని నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టు ఉద్యమాలకు ఈ జిల్లా ఊపిరి పోసిందని సిద్దిపేట జిల్లాకు పోరాట వారసత్వంగా నేటికీ బైరాన్ పల్లి బురుజు సజీవ సాక్ష్యంగా నిలిచిందన్నారు. దేశంలో లౌకిక తత్వానికి, రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని చట్టాలను మార్చి రాజ్యాంగాన్ని రద్దు చేయాలనే కుట్రలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఈ విధానాలు అమలుచే అయితే ప్రజలు పోరాడి సాధించుకున్న అనేక హక్కులు కోల్పోతారని మళ్లీ భూస్వామ్య రాచరిక వ్యవస్థకు పునాదులు వేస్తున్నారని దీనివల్ల ప్రజల హక్కులకు నష్టం చేకూరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో దేశ రక్షణ, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఆ పోరాట వారసత్వాన్ని పనికిపించుకున్న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, దాసరి ప్రశాంత్, నాయకులు జాలిగపు శిరీష, రెడ్డమైన అరవింద్, కిష్టయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

– సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్



తెలంగాణ విద్య శాఖలో సర్వశిక్షా అభియాన్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగుతున్న ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 17 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సందర్భంగా ఆదివారం సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి వారికి సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా విద్యా శాఖ సర్వశిక్షలో పని చేస్తున్న వివిధ కేటగిరిలో ఉన్న నాన్ టీచింగ్ స్టాఫ్‌ను రెగ్యులరైజేషన్ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతే ఉండదని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగుతున్న సర్వ శిక్ష ఉద్యోగులందరిని వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, దాసరి ప్రశాంత్, జిల్లా నాయకులు రెడ్డబోయిన అరవిందులు పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్‌ను అభినందించిన హెూం మంత్రి

నవతెలంగాణ-సంగారెడ్డి



తెలంగాణ సమైక్యత దినోత్సవ వేడుకల్లో చింతా ప్రభాకర్, హెూం మంత్రి మహమూద్ అలీ మధ్య ఆసక్తికర సన్నివేశం జరిగింది. చింతా ప్రభాకర్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న హెూం మంత్రి మహమూద్ అలీ.. ఆరోగ్యం పూర్తిగా కొలుకోకున్నా నిత్యం ప్రజల మధ్య ఉంటున్న చింతా ప్రభాకర్‌ను అభినందించారు. సీఎం కేసీఆర్ సంగారెడ్డి నియోజకవర్గంలో సరైన ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించారని కితాబు ఇచ్చారు. చింతా ప్రభాకర్ ప్రతీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని.. తనదైన ముద్ర వేస్తుంటారని గుర్తు చేశారు. అందరూ కలిసి చింత ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని హోం మంత్రి సూచించారు.

మట్టితో చేసిన విగ్రహాలనే పూజించాలి

నవతెలంగాణ-చేర్యాల



పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలనే పూజించాలని మున్సిపల్ చైర్ పర్సన్ అంకు గారి స్వరూప అన్నారు. చేర్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఆదివారం చైర్ పర్సన్ ప్రజలకు అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడ్ను పెద్ది తిరుపతి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్ర కుమార్, లయన్స్ క్లబ్ జిల్లా పర్యావరణ అధికారి డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, క్లబ్ కార్యదర్శి మంచాల కొండయ్య, ప్రతినిధులు పుర్మ వెంకట్ రెడ్డి, ము స్త్యాల బాల నర్సయ్య, డాక్టర్ వీరబత్తిని సత్యనారాయణ, బర్రెట యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దూల్మిట్టలో వారంతాపు సంత ప్రారంభం

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండల కేంద్రంలో వారంతాపు సంతను సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రతి ఆదివారం వారాంతపు సంత ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు, ఈ సంత మండల కేంద్రానికి చుట్టూ ఉన్న గ్రామాల్లోని ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతరాజు లింగం, వార్డు సభ్యులు లింగం, ఆలెపు పరుశరాములు, తుమ్మ గోపి, బీఆర్ఎస్ మండల నాయకులు తాళ్లపల్లి బిక్షపతి, జేఏసీ నాయకులు గద్దల మహేందర్, రేషన్ డీలర్ గొల్లపల్లి రమేష్, నాయకులు ముంగి శ్రీనివాస్, గొలువుల బాల నర్సు, నాచగోని చందు, సుద్దాల వినయ్, సుమన్, ముంగి బాలరాజు, సందీప్, తుషాలపురం రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి


నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్ర కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి అన్నారు. చేర్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛత లీగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ నుండి బాలాజీ థియేటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరుగా చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని అన్నారు. పట్టణంలోని బహిరంగ ప్రదేశాలు, నాలాలలో చెత్త వేయరాదని, మున్సిపాలిటీలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధమని, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేశం, వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు సతీష్, చంటి, నరేందర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెద్ది తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షుడు బర్రె యాదిరెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్



ఇంటి చుట్టూ, ఇంటి పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకో వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత అన్నారు. ఆదివారం హుస్నాబాద్ లో ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి టీ షర్ట్స్, క్యాప్స్, బ్యాడ్జీ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆకుల రజిత వెంకన్న మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే ఎలాంటి చెత్తను రోడ్లపై, ఓపెన్ ప్లాట్లలో పడవేయకూడ వద్దన్నారు. మీ ఇంట్లో ఉన్న చెత్తను, తడి, పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్, అనిత శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ రాజశేఖర్, కొంకటి నళిని,బొజు రమాదేవి రవీందర్ మున్సిపల్ అధికారులు ,వార్డ్ ఆఫీసర్లు, పారిశుద్ధ సిబ్బంది ,పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో పెరిగిన మత్స్య సంపద

- మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- వెయ్యి మంది మత్స్యకారులకు గుర్తింపు కార్డుల అందజేత
- రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

నవతెలంగాణ-మెదక్





ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన మత్స్యరంగం తెలంగాణ ఆవిర్భావం తరువాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి చెందిందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మెదక్ పట్టణంలోని గోస ముద్రం చెరువులో ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డిలతో కలిసి ఉచిత చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం 25 మత్స్య సొసైటీలకు చెందిన వెయ్యి మంది మత్స్యకారులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మత్స్య సంపద పై పూర్తి హక్కులను మత్స్యకారులకే కల్పించిన ఘనత సీఎం కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే దక్కిందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో మత్స్యరంగాన్ని గత ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో పెద్ద ఎత్తున మత్స్యరంగ అభివృద్ధికి నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య రంగం పై ఆధారపడి జీవనం సాగిస్తున్న లక్షల మంది మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచితంగా చేప, రొయ్య పిల్లలను విడుదల చేస్తున్న వివరించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున నీటి వనరులను అభివృద్ధి చేసుకొని ప్రతి నీటి వనరుల్లో చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. దీని ఫలితంగ రాష్ట్రంలో మత్స్యసంపద మూడింతలు పెరిగిందని, మత్స్యరంగం అభివృద్ధి సాధించిందని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. సంపద సృష్టించాలి, పేదలకు పంచాలనే ముఖ్యమంత్రి పిలుపు మేరకు పెరిగిన మత్స్య సంపద ఫలాలు అర్హులైన మత్స్యకారులకు అందాలనే ఉద్దేశంతో నూతనంగా లక్షమంది మత్స్యకారులకు వివిధ మత్స్య సొసైటీలలో సభ్యత్వాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులకు గుర్తింపు కార్డులను అందజేస్తూ ఈ వృత్తి గౌరవాన్ని మరింత పెంచినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ హేమలత, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మత్స్య శాఖ ఏడీ రజిని తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో వృద్ధులకు ఆత్మగౌరవం

ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు

నవ తెలంగాణ - సిద్దిపేట



కేసీఆర్ పాలనలో వృద్ధులు ఆత్మగౌరవంతో బతుకుతున్నారని, మా పెద్దకొడుకు కేసీఆర్ ఉండగా మాకు డోకా లేదని ముసలోళ్లు అంటున్నారని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. శివం గార్డెన్స్‌లో నూతన ఆసరా పింఛన్ లబ్దిదారులకు పింఛను ఉత్తర్వులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నూతనంగా 550 మందికి పింఛన్ ఉత్తర్వులు ఇస్తున్నామనీ అన్నారు. ఇప్పటినుండి నెల నెలా 2016 రూపాయల పింఛను అందుతుందనీ, రాష్ట్రంలో మొత్తం 43 లక్షమంది ఆసరా పింఛన్ లబ్దిదారులు ఉన్నారనీ, వారికి నెలకు 1000 కోట్ల రూపాయలు అందుతుందనీ తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో 2000 పింఛన్ ఇవ్వడం లేదనీ, దివ్యంగుల కు 4000 ఎక్కడ లేదనీ అన్నారు. బీడీ కార్మికులకు, టేకేదార్లకు పింఛను ఇస్తున్నామనీ, ప్యాకర్లకు కూడా ఇస్తామనీ అన్నారు. నేత, గీతా, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులు ఎవరైనా మిగిలి ఉంటే వాళ్లందరికీ అందరికీ పింఛన్ ఇస్తామనీ అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ రోజా రాధాకృష్ణ, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పీడీ డిఆర్డిఓ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్.సి సంతోష్ గుప్తా

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్





సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా బిఆర్ఎస్ యువ నాయకుడు ఎన్.సి సంతోష్ గుప్తా, ఉపాధ్యక్షులుగా యువ నాయకుడు జుబేర్ పాషా, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, కబడ్డీ స్టేట్ ప్రెసిడెంట్ జగదీశ్వర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శరీర దృఢత్వం కలుగుతుందన్నారు. యువత క్రీడల్లో రాణించినపుడే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. కబడ్డీ క్రీడలను ప్రోత్సహిస్తు క్రీడా స్ఫూర్తిని కలిగించే విధంగా సిద్దిపేట జిల్లా యువత చైతన్యం అవుతున్నరని పేర్కొన్నారు. ప్రతిభను వెలికితీస్తున్న కబడ్డీ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా జాయింట్ సెక్రెటరీ శివకుమార్ ను అభినందించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కబడ్డీ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ .సీ సంతోష్ గుప్తా, ఉపాధ్యక్షులు మొహమ్మద్ జుబేర్ లు మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన గజ్వేల్ నియోజకవర్గం లో అంతర్జాతీయ స్థాయిలో క్రీడా స్టేడియంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గజ్వేల్ పట్టణంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుతో పట్టణ చుట్టుపక్కల క్రీడాకారులకు ఎంతో ఉపయోగంగా ఉందన్నారు. భవిష్యత్తులో క్రీడారంగం మరింత అభివృద్ధి చెందడానికి నా వంతు కృషి చేస్తానన్నారు. నాపై అభిమానం,నమ్మకంతో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కబడ్డీ క్రీడాకారులకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బొగ్గుల చందు, అత్తెల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు కన్నా యాదవ్, దేశబోయిన నర్సింలు, షరీఫ్ పాల్గొన్నారు.

ఏడుస్తున్నదని.. మద్యం మత్తులో కూతురిని హతమార్చిన తండ్రి

నవతెలంగాణ-సంగారెడ్డి





అభం శుభం ఎరుగని రెండేండ్ల చిన్నారి గుక్కపట్టి ఏడుస్తుండగా.. మద్యం మత్తులో ఉన్న తండ్రి కోపోద్రిక్తుడై పిడిగుద్దులు గుద్దుతూ, ఇష్టారీతిన తన్నడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషాదకర ఘటన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 14న చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమార్ ఆదివారం విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. నర్సాపూర్ మండలంలోని ఎర్రకుంట తండాకు చెందిన మడావత్ సురేష్, వనిత దంపతులు రెండేండ్ల కూతురు నందినితో కలిసి బతుకుదెరువు కోసం రెండు నెలల క్రితం సంగారెడ్డిలోని కింది బజార్‌కు వచ్చి అద్దెకు ఉంటున్నారు. సురేష్ మద్యానికి బానిసై జులాయిగా తిరుగుతూ ఇంట్లోనే ఉండేవాడు. అతని భార్య సంగారెడ్డిలోని ఓ వైన్ షాప్ దగ్గర గల మిర్చీ బండివద్ద పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నది. కాగా ఈనెల 14న సాయంత్రం 6 గంటల సమయంలో సురేష్.. తన భార్య వనిత దగ్గరకు వెళ్లి మద్యం కోసం రూ.100 తీసుకుని.. అక్కడే ఉన్న వైన్స్‌లో మద్యం బాటిల్ కొనుక్కొని కూతురు నందినితో కలిసి ఇంటికి వెళ్ళాడు. అదే రోజు రాత్రి 8:30 గంటల సమయంలో చిన్నారి నందిని గుక్కపట్టి ఏడుస్తుండగా.. కోపోద్రిక్తుడైన సురేష్, మద్యం మత్తులో ఆ పాపపై విచక్షణారహితంగా దాడి చేశాడు. చెంపల పై, కడుపులో గుద్దుతూ.. కాళ్లతో ఇష్టారీతిన తన్నాడు. అంతటితో ఆగకుండా తలను నేలకేసి గట్టిగా కొట్టాడు. దీంతో ఆ పసిపాప అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. రాత్రి 10 గంటలకు వనిత ఇంటికి రాగా.. కింద పడి ఉన్న కూతురుని చూసి ఏమైందని సురేష్‌ను అడిగింది. చనిపోయిందంటూ మద్యం మత్తులో అతడు సమాధానం ఇచ్చాడు. వెంటనే ఆమె స్థానికుల సాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి పాపను తీసుకెళ్లగా అప్పటికే మతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. అనంతరం పోలీసులకు వనిత ఫిర్యాదు చేయగా.. సంగారెడ్డి పట్టణ పోలీసులు ఈనెల 16న సురేష్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. నేరాన్ని అంగీకరించడంతో.. 17న సురేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా కన్న కూతుర్నే హత్య చేసిన తండ్రిని కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కోహెడ





మండల కేంద్రంలో శ్రీ విశ్వకర్మ భగవాన్ ప్రాంగణ ఆవరణలో గ్రామశాఖ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తిప్పారపు నాగరాజు విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రేవోజు సదానందం, మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్,తిప్పారపు స్వామి,తిప్పారపు రాములు,గుడూరి రవీందర్,రేవోజు రవీందర్, రాజలింగం, తిప్పారపు కనకయ్య,తిప్పారపు చిన్న స్వామి, తిప్పారపు మల్లేశం, ఉల్లెంగల లింగాచారి తుమోజు జగదీశ్వర చారి, కొయ్యడ యోగేంద్ర చారి, చిలుమల శివరామకృష్ణ, రేవోజు లక్ష్మీనారాయణ, రవీందర్, ఉల్లెంగల నరేష్, వనపర్తి శ్రీనివాస్,తటోజు యాదగిరి, సుధీర్,తిప్పారపు బాలకనకయ్య, తిప్పారపు రాజు, ఉల్లెంగల కిరణ్,రేవోజు శివ శంకర్, రేవోజు వనపర్తి భూపాల్ చారి ఉల్లెంగల సాయి కిషోర్, విశ్వకర్మ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ కొండపాక: కుకునూరుపల్లి మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద విశ్వకర్మ జెండాను ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు. విశ్వకర్మ సంఘం అధ్యక్షులు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ నరసింహ చారి, విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : మండలంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదివారం మండల కేంద్రంలోని మండలేశ్వర ఆలయంలో విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి విశ్వ బ్రాహ్మణులు పూలమాలలు వేసి తమ ఐక్యతను చాటారు.మండలంలోని అయా గ్రామాల విశ్వ బ్రాహ్మణులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-పుల్కల్

ఆర్థిక మంత్రి హరీశ్‌రావు, ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో ఉప్పల్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు తమ పార్టీలోకి రావడం ఎంతో సంతోషదాయకమన్నారు. ప్రతి కార్యకర్త రాబోయే ఎన్నికల్లో సైనికుల్లాగా పని చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్వాపూర్ సర్పంచ్ బేకరీ సంగమ్మ విష్ణయ్య, ఉపసర్పంచ్ బక్కన్నగారి దుర్గా రెడ్డి, ఎర్రగొల్ల రాములు, మండల అధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షులు నరసింహారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

2

సంగారెడ్డి

సోమవారం | 18 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

విభిన్న సంస్కృతులకు నిలయం పటాన్‌చెరు



నవతెలంగాణ-రామచంద్రాపురం

విభిన్న సంస్కృతులకు నిలయం పటాన్చెరు నియోజకవర్గమని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మి గార్డెన్స్‌లో కేరళ సౌహృదయ కలా వేధిక ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన ఓనం వేడుకలకు ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమానికి పాటుపడుతున్నామన్నారు. కుల మతాలకు అతీతంగా అందరి పండుగలను సంప్రదాయాలను గౌరవిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, భారతీనగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు, కేరళ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



మట్టి గణపతిలతో పర్యావరణ పరిరక్షణ..

నవతెలంగాణ-సంగారెడ్డి, జోగిపేట

గణపతి ఉత్సవాల్లో మట్టితో చేసిన ప్రతిమల వాడకం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని టీఎస్‌టీపీసీ చైర్మెన్ మఠం బిక్షపతి అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని సంగారెడ్డిలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆదివారం ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రసాయనలతో కూడిన ప్రతి మలను చెరువుల్లో నిమజ్జనం చేయడం మూలంగా జంతుజాలం చనిపోవడంతో పాటు, నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. తాను గత 12 ఏండ్లుగా ప్రతి సంవ త్సరం ప్రజలందరికీ ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేసి ప్రజలలో అవగాహన కల్పిస్తున్నా నన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించి మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ వినాయక చవితి పర్వదినాన్ని సుఖ సంతో షాలతో వైభవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, కాకతీయ నగర్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రకృతి హితమే పండుగల పరమార్థం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

నవతెలంగాణ-పటాన్‌చెరు, రామచంద్రాపురం





హిందూ సాంప్రదాయంలో ప్రతీ పండుగ వెనుక ఒక పరమార్థం దాగి ఉందని, వినాయక చవితి సందర్భంగా ప్రతీ ఒక్కరు పర్యావరణసహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. వినాయక చవితిని పురస్కరించుకొని జీహెచ్ఎంసి ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని గాంధీపార్క్ వద్ద, అలాగే రామచంద్రాపురం, భారతీ నగర్ డివిజన్ల పరిధిలో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రసాయనలతో కూడిన ప్రతిమలను చెరువులలో నిమజ్జనం చేయడం మూలంగా జంతుజాలం చనిపోవడంతో పాటు, నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. జీహెచ్ఎంసి ఆధ్వర్య ంలో ప్రతి సంవత్సరం ప్రజలందరికీ ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడు డివిజన్ల పరిధిలో 7500 వినాయక ప్రతిమలను ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో పటాన్‌చెరులో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, జీహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, రామచంద్రాపురంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అం జయ్య, బీఆర్‌ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్, డివిజన్ల అధ్య క్షులు గోవింద్, పృథ్వీరాజ్, జీహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



యువత చెడు వ్యసనాలతో పెడదారి పట్టకుండా, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని గోనెమ్మ బస్తీలో రూ.30 లక్షల సొంత నిధులతో నిర్మించిన గోనెమ్మ యూత్ అసోసియేషన్ భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవ సమాజ నిర్మా ణంలో యువత పాత్ర కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువత అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. విద్యారంగంతో పాటు క్రీడల్లో రాణిస్తున్న యువతకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా శిక్షణ అందిస్తున్నామన్నారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రాజు, నాయకులు, పుర పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో సాయుధ రైతంగా పోరాట వార్షికోత్సవ సభ

నవతెలంగాణ- సదాశివపేట

మండలంలోని ఆత్మకూరులో 'తెలంగాణసాయుధ రైతంగ పోరాట వార్షికోత్సవ సభ'ను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు అశోక్ మాట్లాడుతూ.. భూమి కోసం, బుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం, పీడిత ప్రజలు కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వాన నిజాం నిరంకుశత్వానికి, దొరలకు, భూస్వా ములకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. ఆ పోరాటాల్లో 4000 మంది అమరులయ్యారన్నారు. వారి పోరాట ఫలితంగా పది లక్షల ఎకరా ల భూములు పంచబడ్డాన్నారు. కౌలు దారి చట్టం వచ్చిందని, 3000 గ్రామాలు దొరల నుండి విముక్తి అయ్యాయన్నారు. పోరాటమంతా కుల మతాల కతీతంగా జరిగిం దన్నారు. తెలంగాణ సాయుధ రైతం గ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కరం కోసం భూమి, ఇండ్ల స్థలాల కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహేష్, పోచయ్య, రత్నయ్య, పుష్పమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం





నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ, పలు చోట్ల ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ యం.రమణ కుమార్ జాతీయ జండాను ఆవిష్కరించారు. సిబ్బందితో కలిసి జాతీయ గీతాలపన చేసి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బందికి, జిల్లా ప్రజలందరికి తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1947 ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నిజాం నిరంకుశ పాలనలోనే హైదరాబాద్ సంస్థానం ఉండేదన్నారు. ఆనాటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో నిర్వహించిన ఆపరేషన్ పోలో విజయవంతమై, 1948 సెప్టెంబర్ 17 సాయంత్రం 5 గంటలకు మీర్ ఉస్మాన్ అలీఖాన్ రేడియోలో ఉపన్యాసం చేస్తూ.. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో అంతర్భాగం అని ప్రకటించారన్నారన్నారు. ఈ కార్యక్రమ ంలో అదనపు ఎస్పీ పి.అశోక్, సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శివలింగం, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, రామారావు, ఎస్‌బీ, డీసీఆర్‌బీ ఎస్సైలు, సూపరింటెం డెంట్‌లు అశోక్, వెంకటేశం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జహీరాబాద్ : స్థానిక క్యాంపు కార్యాలయంలో, సీడీసీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి జరిగిన తెలంగాణ సమాజ పరిణామక్రమం నేటితో 76వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు.కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ ఉమాకంత్ పాటిల్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు సయ్య ద్ మోహిఉద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మెన్ అల్లాడి నర్సింలు, మొగుడంపల్లి సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : కేసీఆర్ అకుంఠిత దీక్ష, మొక్కవోని పోరాటంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాకారం అయిందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తొలి దశ ఉద్యమం నాటి నుండి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు కీలక పాత్ర పోషించిన





ప్రతి ఒక్కరికి తెలంగాణ సమాజం గుర్తుంచుకుంటుందన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, పట్టణాన్ని అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

గుమ్మడిదల : మండలంలోని అన్ని గ్రామాల్లో గల ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ వేడుకల్లో మండల ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి కృషి

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలో విశ్వకర్మ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానని టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ అన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆదివారం జరిగిన విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమంలో చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. కాగా స్వర్ణకార సంఘం సభ్యులు చింతా ప్రభాకర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ నిర్మాణానికి రూ.70 లక్షలు కేటాయించాని వారు కోరగా.. సానుకూల ంగా స్పందిస్తూ మంత్రి హరీశ్‌రావుతో మాట్లాడి అంతకు మించి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ప్రస్తుతానికి ఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షలు గుడి నిర్మాణానికి మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం సభ్యులు చింతా ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ కాసా ల బుచ్చిరెడ్డి, మాజీ సీడీసీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ విష్ణు, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, జాలెందర్, శ్రీరామ్ వెంకట్, నాగరాజు, మసూద్, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.



సామూహిక 'స్వచ్ఛతా హి సేవా'లో కౌన్సిలర్ చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా క్లీన్-అప్ డ్రైవ్‌లలో స్వచ్ఛందంగా పాల్గొని స్వచ్ఛ భారత్ లక్ష్యానికి సహకరించాల్సిన 15 రోజుల చొరవ 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమాన్ని బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో అధికారులు ప్రజాప్రతినిధులు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డితో కలిసి బీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి వైయస్సార్ కాలనీలోని పూరి జగన్నాథ్ ఆలయం పక్కన గల పార్కులో చెత్తా చెదారాలను, గడ్డి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం పార్కులో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాయకులు చంద్రారెడ్డి మాట్లాడుతూ... స్వచ్ఛత కార్యక్రమాలను ఉద్యమంలా చేపట్టాలన్నారు. 'స్వచ్ఛతా హి సేవా' ప్రచారం కూడా అన్ని వార్డులలో చేయాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. సామూహిక పరిశుభ్రత కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ చంద్రయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

విశ్వకర్మలు రాజకీయంగా ఎదగాలి



నవతెలంగాణ-జోగిపేట

విశ్వకర్మలు రాజకీయంగా ఎదగాలని సంగారెడ్డి జిల్లా విశ్వకర్మ ఉపాధ్యక్షులు అనిల్ చారి అన్నారు. ఆందోల్ మండలం జోగిపేటలోని స్థానిక మాణిక్ ప్రభు మందిరంలో మండలాధ్యక్షుడు మన్మలచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వకర్మలను రాజకీయ పార్టీలు చిన్న చూపు చూస్తున్నాయని, సెప్టెంబర్ 17ను విశ్వకర్మ జయంతిని అధికారికంగా ప్రభుత్వం సెలవు దినంగా నిర్వహించాలన్నారు. విశ్వకర్మలను ఓట్ల కోసమే వినియోగించుకుంటున్నారు.. కానీ వారికి సంభందించిన పని ముట్లు, ముడి సరకుకు అవసరమైన బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా తమ ఐదు కులాలను గుర్తించి విశ్వకర్మబంధు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం చారి, రాములు చారి, మురళి చారి, మహేష్ చారి, నాగేందర్ చారి, శ్రీనివాస్ చారి, కాషా మణయ్యచారి, అన్నసాగర్ భూషణం చారి, వేణుచారి,పోసానిపల్లి సత్యనారాయణ చారి, వేణుగోపాలచారి, ప్రసాద్ చారి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురం లోని భేల్ టౌన్షిప్ లో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జీఎం ఫణికుమార్, ఉపాధ్యక్షులు డిజీఎం శశికిరణ్, కార్యదర్శి మాయబ్రహ్మ, కోశాధికారి అభ్య కుమార్ సాహూ, రాజేశ్వర చారి, మహేష్ కుమార్, సురేష్, మహారాణా, శ్రీనివాసచారి, గాయత్రి విశ్వకర్మ సంఘం అధ్యక్షులు విష్ణుమూర్తి, కార్యదర్శి బ్రహ్మం, నాయకులు దేవేందర్ చారి, ఆర్‌ఎస్‌చారి, చెంచయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



విశ్వకర్మ జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే..



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని గుమ్మడిదల నల్లవల్లి కానుకుంట బొంతపల్లి తదితర గ్రామాల్లో విశ్వకర్మ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అమీన్పూర్ కార్పొరేటర్, బీజేపీ ప్రతినిధి ఎడ్ల రమేష్‌తో పాటు పలువురు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కమ్మరి సత్యనారాయణ చారి, ప్రధాన కార్యదర్శి కాసోజి రవీందర్, కోశాధికారి కమ్మరి మల్లేష్ చారి, రాళ్ల మడుగు ఆంజనేయ చారి, లక్ష్మణ్ చారి, రామచంద్ర చారి, దామోదర్ చారి, అశోక్ చారి, శివకోటయ్య చారి, విగ్నేశ్వర్ చారి, నరసింహ చారి, సిహెచ్ రమేష్ చారి, సంఘ సభ్యులు విశ్వకర్మలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు

నవతెలంగాణ-జోగిపేట, ఐడీఏబొల్లారం

తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.సాయిలు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య పిలుపునిచ్చారు. అన్నారు. జోగిపేటలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆదివారం జరిగిన తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట సభలో సాయిలు, సీఐటీయూ ఆధ్వర్యంలో బొల్లారంలో జరిగిన సభలో కే.రాజయ్య మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. తెలంగాణ సాయుధ రతంగా పోరాటం గురించి మాట్లాడే హక్కు కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. మిగతా పార్టీలకు ఏమాత్రం లేదని అన్నారు. చరిత్రను బీజేపీ పూర్తిగా వక్రీకరిస్తున్నదని, దీనిని ప్రజలెవరూ నమ్మకూడదని అన్నారు. సాయుధ రైతంగా పోరాటానికి బీజేపీ మతం రంగుపూసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. నాడు ఈ పోరాటంలో 3000



మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. 5 లక్షల మంది పైన నిర్బంధం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నైజాం అరాచకాలను తిప్పికొట్టారన్నారు. దీంతో 3,000 గ్రామాలకు విముక్తి లభించిందని.. 10 లక్షల ఎకరాల మిగ ులు భూములను పంచారన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా భూస్వాముల పక్షం వహించింది తప్ప ఉద్యమం చేయలేదన్నారు.కేవలం మ్యూనిస్టుల పోరాటానికి భయపడి మాత్రమే నైజాం రాజు లొంగిపోయాడన్నారు. లొంగిపో



యిన తర్వాత విముక్తి, విలీన గురించి మాట్లాడే వారు.. నైజాం రాజును ఎందుకు శిక్షించలేదో సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమాల్లో జోగిపేట లో పార్టీ అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్, నాయ కులు సురేష్, నరేందర్ రెడ్డి, రవీందర్, సంతోష్, లక్ష్మి సాయమ్మ, బొల్లారంలో మధుసూదన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సుజాత,యాదయ్య, రాజు,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



సదాశివపేట పట్టణంలో స్వచ్ఛతా ఈ సేవ

నవతెలంగాణ-సదాశివపేట

స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్‌లు పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. పరిశుభ్రత లో మున్సిపాల్టీని నెంబర్ వన్ స్థానంలో ఉంచేలా తోడ్పడాలని ప్రజలకు సూచించారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు విద్యాసాగర్ రెడ్డి, చౌదరి ప్రకాష్, గుండు రవి, మాజీ కౌన్సిలర్ సతాని శ్రీశైలం, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వీరేశం,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బంగారు తెలంగాణలో ఆడబిడ్డలకు అన్యాయమా?



నవతెలంగాణ-జోగిపేట

సీఎం గారు.. బంగారు తెలంగాణలో అంగన్వాడీ ఆడబిడ్డలకు అన్యాయం చేస్తారా? చట్ట ప్రకారమే వారు నోటీసు ఇచ్చి.. సమ్మెలో కూర్చున్నారు. అలాంటిది వారి సమ్మెను విచ్చిన్నం చేసే హక్కు ప్రభుత్వానికి లేదు' అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు అన్నారు. జోగిపేటలో చేపట్టిన సమ్మెలో ఆదివారం ఆయన పాల్గొని మాట్లాడారు. గత 7 రోజులుగా 70 వేల మంది అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే.. ప్రభుత్వం స్పందించక పోవడం సరికాదన్నారు. పైగా సమ్మెను విచ్చిన్నం చేయాలని బెదిరింపులుకు పాల్పడుతూ నోటీసులు ఇవ్వడం.. తోటి ఉద్యోగులతో సెంటర్లు తెరిపించే ప్రయత్నం చేయడం అన్యాయమన్నారు. 40 ఏండ్లుగా పనిచేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం కూడా ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. వారిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ లతో చర్చ జరిపి సమస్యను పరి ష్కరించాలని



లేనిచో పోరాటం ఉధృతం అవుతుందని హెచ్చరించారు.

ఎమ్మెస్ స్పిరిట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యూనియన్ మద్దతు..

సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు ఆధ్వర్యంలో ఎమ్మెస్ స్పిరిట్ ప్రైవేట్ లిమిటెడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ రవీందర్, కోశాధికారి శివకుమార్లు మద్దతు తెలిపారు. ఇందిరా, షెకమ్మ, ఇందిరా, హిమబిందు, సాయమ్మ, వందన,శోభారాణి, సుమిత్ర, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కంది : రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మంది.. సంగారెడ్డి జిల్లాలో 3,000 మంది గతఏడు రోజులుగా సమ్మె చేస్తుంటే.. సమస్యలు పరిష్కరించాల్సింది పోయి బెదిరింపులకు దిగడం సరికాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు అన్నారు. గత 40 ఏండ్లుగా పనిచేస్తూ.. నిరుపేదలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, పిల్లలకు చదువు చెబుతూ, అనేక రకాల ప్రభుత్వ పనులు చేస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం లేకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. గ్రాట్యూటీ పెన్షన్ ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలన్నారు. జమున, నాగరాణి, కవిత, కృష్ణవేణి, సునీత, విజయలక్ష్మి,



రజియా, శోభ, లక్ష్మి, వీరమని తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : నిరవధిక సమ్మెలో భాగంగా ఏడోరోజు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆకులు తింటూ అంగన్వాడీ ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాటాడుతూ.. 7 రోజులుగా చేస్తున్నా.. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. వెంటనే కార్మిక సంఘాలను చర్చలకు పిలిచి.. సమస్యలను పరిష్కారించాలన్నారు. లేని యెడల రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ, యూనియన్ నాయకులు లక్ష్మి, అనిత, సుజాత, రుక్మిణి, విజయ, భూలక్ష్మి, సంతోష, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : స్థానిక తహసీల్దార్ ఆఫీస్ దగ్గర ఆదివారం జరిగిన అంగన్వాడీల ఏడోరోజు సమ్మెలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ఒకవైపు ఉద్యోగులు సమ్మెలో ఉంటే.. ఈ సమ్మెను విచ్చిన్నం చేయడానికి రకరకాల ప్రయత్నాలు చేయడం, అంగన్వాడీలను బెదిరించడం, వారిని తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేయడం దుర్మార్గమన్నారు. ఎన్ని బెదిరింపులు





చేసినా, ఎంత ఒత్తిడి చేసినా.. అంతే స్పీడ్‌తో సమ్మె నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీల బతుకులు మాత్రం మారడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. వెంటనే అంగన్వాడీ ఉద్యోగులను చర్చలకు ఆహ్వానించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సంగీత, లక్ష్మి ఇందిరా, విజయలక్ష్మి, మహేశ్వరి, ప్రియాంక, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు భ్రమ రాంబ, అరుణ సుజాత, మధులత, అనిత తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
సోమవారం | 18 సెప్టెంబరు 2023 | www.navatelangana.com

ఇబ్రహీంపూర్ గ్రామంలో పోడు భూముల పట్టాలు



నవతెలంగాణ-చేగుంట

రైతులకు పోడు భూముల పట్టాలు అందజేసి సీఎం కేసీఆర్ మేలు చేస్తున్నారని ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ శ్రీనివాసులు అన్నారు. పట్టణ కేంద్రంలోని మెదక్ రోడ్ గాంధీ చౌరస్తాలో ఆదివారం సీఎం కేసీఆర్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన 109 రైతులకు, సర్వే నంబర్ 634 లో, 144 ఎకరాల పోడు భూమి పట్టాలను రైతులకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అలీ, ఇబ్రహీంపూర్ సర్పంచ్ దోరగొల్ల రాములు, మాజీ పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ కోమండ్ల నారాయణరెడ్డి, రాజేష్, వెంకటేశం, సోమ సత్యనారాయణ, ఎరుకలి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె



నవతెలంగాణ-నర్సాపూర్

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. డిమాండ్ చేస్తూ అంగన్వాడీ టీచర్లు ఆయాలు చేపడుతున్న సమ్మె ఆదివారం ఏడవ రోజుకు చేరింది .ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సమ్మెలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

సబ్బుపై వినాయక ప్రతిమను చెక్కిన చిత్రలేఖన ఉపాధ్యాయుడు





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని తూప్రాన్ మున్సిపల్ కేంద్రానికి చెందిన మేడోజీ బ్రహ్మచారి సబ్బుపై వినాయక ప్రతిమను అందంగా చెక్కారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖన ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే పూజించాలని ఆయన సూచించారు. మేడోజీ బ్రహ్మచారి సబ్బుపై వినాయక చవితి సందర్భంగా వినాయక ప్రతిమను సబ్బుపై చెక్కి భక్తిని చాటుకున్నాడు.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య



నవతెలంగాణ-వెల్దుర్తి

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో శనివారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన వడ్ల నాగరాజు (37)కు శివంపేట మండలం నవాబుపేటకు చెందిన మాధవి తో గత కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. కుటుంబంలో నెలకొన్న ఆర్థిక ఇబ్బందులు వలన కలహాలు రోజురోజుకు తారస్థాయికి చేరాయని ఇరుగుపొరుగువారున్నారు. గత కొంత కాలం నుంచి భార్య పుట్టింటికి వెళుతూ కాపురానికి రానని మారం చేస్తుందన్నారు. గడ్డికి కొట్టే మందును సేవించిన నాగరాజు మరుక్షణమే స్పృహ కోల్పోవడంతో హుటా హుటిన హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతుని సోదరి భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుసూదన్ గౌడ్ తెలిపారు. మృతుడికి ఒక బాబు ఒక కూతురు ఉన్నట్లు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిలోనే పూజిద్దాం

తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటు పాడాలని ప్లాస్టర్ ఆఫ్ పాలిష్ విగ్రహాలను కాకుండా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజించాలని మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన వినాయకులను ప్రతిష్ఠించి పర్యావారణాన్ని కాపాడాలని సూచించారు. అనంతరం మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేసి, ఎవరికీ కావాలన్న మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. మున్సిపల్ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాస్. కమిషనర్ మోహన్ , కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, శ్రీశైలం గౌడ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గణపతి మట్టి విగ్రహాలను ఎంపీపీ సిద్దరాములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్య నివారణకు మట్టి విగ్రహాలు ఎంతో దోహదపడుతుందన్నారు. ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మట్టి విగ్రహాలను పంపిణీ చేయించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్ చారి, ఎంపీఓ శ్రీనివాస్, నిజాంపేట గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మీనరసింహులు, ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ బాబు, నియోజకవర్గ ఇన్చార్జి రంజిత్ గౌడ్, చల్మెడ ఎంపీటీసీ బాలిరెడ్డి, నందిగామ ఎంపీటీసీ సురేష్, నాయిని లక్ష్మణ్, తాడే మల్లేశం, గుడ్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

19 వరకు ఓటర్ నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ- చేగుంట

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తహసీల్దార్ గియాస్ సున్నీసా బేగం పేర్కొన్నారు. మండలంలోని అనంతసాగర్ గ్రామంలో ఆదివారం పర్యటించి, ప్రజలకు ఓటర్ నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అలాగే చేగుంట మండలంలోని పలు పోలింగ్ బూతుల సందర్శించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు ఎంతో అమూల్యమైందని, ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటును అమ్ముకోవద్దని, చదువుకున్న ప్రతి పౌరుడు ప్రజలకు, తమ తల్లిదండ్రులకు ఓటు విలువను తెలియజేయాలన్నారు. ఇదే నెల 19 చివరి తేదీగా ఉన్నందున ఓటు నమోదు చేసుకుని వారు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, వార్డ్ సభ్యులు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దేశానికే ఆదర్శం

- తొమ్మిదేళ్లలో అద్భుత ప్రగతి సాధ్యమైంది
- మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్
- ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాలు



నవతెలంగాణ-మెదక్

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం-2023 సందర్భంగా ఆదివారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ, డెయిరీ అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ జాతీయ పతాకావిష్కరణ గావించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పి రోహిణి ప్రియదర్శని, జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి, మదన్ రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ చంద్రగౌడ్ పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లా పురోగతి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు, సీఎం కేసీఆర్ నాయకత్వంలో 2001లో ప్రారంభించి సుమారు14 సంవత్సరాల పాటు తెలంగాణ ఉద్యమాన్ని గాంధేయ మార్గంలో నడిపిస్తూ, ప్రజలందరిని ఒకేతాటిపైకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఫలితంగా జూన్ 2, 2014న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి అనతికాలంలోనే అద్భుత ప్రగతిని సాధించి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందన్నారు. జిల్లా కు మెడికల కళాశాల మంజూరు చేయడంతో పాటు ఏడుపాయల క్షేత్రానికి రూ.100 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. బతుకమ్మ పండుగకు చీరల పంపిణి కార్యక్రమాలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగు నీరు, కాకతీయ ద్వారా భూగర్భ జలాలు పెంపు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సీఎం కేసీఆర్ ముందు చూపుతోనే సాధ్యమైనదన్నారు. స్వయం పరిపాలనకు నూతన సమీకృత కార్యాలయాల సముదాయాలు, ఎస్పి కార్యాలయం ఏర్పాటు చేసుకున్నామని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ 30 ఎకరాల మూడు గంటల స్థలంలో రూ. 180 కోట్ల తో జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరైందన్నారు. త్వరలోనే మంత్రి టి హరీష్ రావుచే వైద్య కళాశాల పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో ఐడిఓసిలు ఎక్కడ లేవని, ఒకే దగ్గర ఉన్న ఆఫీసులు మన తెలంగాణలో మాత్రమే ఉన్నాయని, కౌడిపల్లి, రామాయంపేట మండలాలలో డిగ్రీ కళాశాల మంజూరు చేయడం జిల్లా అభివృద్ధికి తార్కాణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ కృష్ణయ్య, ఎస్సి అభివృద్ధి సంక్షేమాధికారి విజయలక్ష్మిని, బిసి అభివృద్ధి సంక్షేమాధికారి శంకర్ నాయక్, ఏడి మైనింగ్ జయరాజ్, డీఏఓ గోవింద్, డిఐఈఓ సత్యనారాయణ, డిటిఓ సాయిలు, డిఎస్ఓ రాజిరెడ్డి, మెదక్ ఆర్డిఓ అంబదాస్ రాజేశ్వర్, స్థానిక తహశీల్దర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, జడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

















నవ తెలంగాణ-మెదక్ : జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా పార్టీల కార్యాలయాలు, ప్రధాన కూడళ్ళలో మువ్వన్నెల త్రివర్ణ పథకం రెపరెపలాడింది. మెదక్ కలెక్టరేట్లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్పర్సన్ హేమలత, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, మెదక్ ఖిల్లా పైన బిజెపి నేతలు గడ్డం శ్రీనివాస్, రామ్ చరణ్ యాదవ్, పంజా విజయ్ కుమార్, నందా రెడ్డి తదితరులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

నవ తెలంగాణ-నర్సాపూర్ : నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్లో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాని ఎగరవేయడం జరిగింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి తెలంగాణ సమైక్యత దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాని ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కమలాద్రి, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం గౌరీ శంకర్, పోలీస్ స్టేషన్లో సీఐ షేక్ లాల్ మదర్, ఆబ్కారి శాఖ కార్యాలయంలో సిఐ పద్మ, ప్రభుత్వ కార్యాలయాల్లో సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండలంలో అధికారులు ఆదివారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్ కుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఎంపి డి ఒ కార్యాలయంలో ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి ఉత్సవాలు చేసుకున్నారు. తహసీల్దార్ సురేష్ కుమార్, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జగదీశ్వర్ చారి, ఏపీవో శ్రీనివాస్, కార్యదర్శి నరసింహులు, కారోబార్ కొండల్ రెడ్డి, గ్రామ సర్పంచి అనూష లక్ష్మీనరసింలు, ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ బాబు, మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి రంజిత్ గౌడ్, చల్మెడ ఎంపీటీసీ బాలిరెడ్డి, సురేష్ కుమార్, మావురం రాజు, శ్రీధర్, వినయ్, శ్రీనివాస్ నాయిని లక్ష్మణ్ ,తాడేం మల్లేశం, గుడ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్ : జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ జంగం శ్రీనివాస్ తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ గ్రేస్ బాయ్ , పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి అలుగుల సత్యనారాయణ, పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ సంజీవరెడ్డి ఆయా ప్రభుత్వ కార్యాలయం వద్ద సంబంధిత అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా ఎంపీ ఓ విటల్ రెడ్డి, ఈవో వెంకట రాములు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు, ఎంపిటిసి వీణ సుభాష్ గౌడ్, నాయకులు వేణుగోపాల్ గౌడ్, ఆర్ ఎస్ సంతోష్ కుమార్, పున్నయ్య, నారాయణ, రాములు, మాణిక్యం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట : మండల కేంద్రంలో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ మాసుల శ్రీనివాస్, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ గియస్ ఉన్నిసా బేగం, రైతు వేదిక వద్ద ఏవో హరిప్రసాద్, ఏఈఓ శోభ, పిఏసిఎస్ సొసైటీ వద్ద చైర్మన్ రాములు, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, గాంధీ చౌరస్తా వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు చింతల భూపాల్, వివిధ కార్యాలయ వద్ద జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి, డైరెక్టర్ రఘురాము, కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి : అమరుల త్యాగ ఫలితంతోనే తెలంగాణ ప్రాంతానికి నిజాం నవాబు చెర నుండి విముక్తి కలిగిందని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎంపీపీ కార్యాలయంపై ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెండా ఎగరవేశారు. ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ తహసీల్దార్ తులసి రామ్ సర్పంచ్ భాగ్యలక్ష్మి ఆంజనేయులు అధికారులు ప్రజాప్రతినిధులు అన అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి : జాతీయ సమైక్యత దినోత్సవం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి చిందం సబిత రవీందర్, తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ కరీం జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దిన్, రైతు వేదిక ఆవరణలో మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వై రవికుమార్లు జాతీయ జెండాను ఎగురవేశారు. జప్తీ శివనూర్లో సర్పంచ్ షేక్ షరీఫ్, పెద్ద తాండా లో సర్పంచ్ చత్రియా నాయక్, శేరిపల్లిలో సర్పంచ్ చెప్యాల మల్లేశం, శంఖాపూర్లో సుజాత శ్రీనివాస్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో విజయభేరికి తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు





నవ తెలంగాణ-నర్సాపూర్

హైదరాబాద్లోని తుక్కుగూడలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ నిర్వహించిన విజయభేరి బహిరంగ సభకు ఆదివారం నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వివిధ మండలాలకు చెందిన కార్యకర్తలతో వచ్చిన వాహనాలు అంబేద్కర్ చౌరస్తాకు రాగానే టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అంబేద్కర్ చౌరస్తాలో టపాకాయలు పేల్చి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నూతన ఉత్సవంతో చిందులు వేస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం తుక్కుగూడకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి హకీమ్, ఆయా మండలాల అధ్యక్షులు మల్లేశం, సుదర్శన్ గౌడ్, రియాజ్, అల్తాఫ్, శ్రీపతి, దుర్గేష్, తదితరులు బయలుదేరి వెళ్లారు.

గాలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు





నవతెలంగాణ-నర్సాపూర్

హైదరాబాదులోని తుక్కుగూడలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ విజయభేరి బహిరంగ సభకు ఆదివారం కాంగ్రెస్ టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్కుమార్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వివిధ మండలాలలో నుంచి వచ్చిన వాహనాలను గాలి అనిల్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో గాలి అనిల్ కుమార్కు గజమాలవేసి సత్కరించారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి తుక్కుగూడలో జరగనున్న సోనియాగాంధీ బహిరంగ సభకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మండల మైనార్టీ అధ్యక్షులు అజ్మత్, నాయకులు రాధాకృష్ణ గౌడ్ ,శ్రీశైలం యాదవ్ ,మల్లేష్ యాదవ్, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు













నవతెలంగాణ-మెదక్

హైదరాబాద్ తుక్కుగుడలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ సభకు మెదక్ నియోజక వర్గం నుంచి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కంటారెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వేలాదిగా కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. నియోజకవర్గంలోని 6 మండలాలు 2 మున్సిపాలిటీల నుంచి పెద్ద సంఖ్యలో శ్రేణులు బయల్దేరాయి. ఎక్కడికక్కడ మండల అధ్యక్షుల అధ్వర్యంలో ర్యాలీలు నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ నినాదాలతో ముందుకుసాగారు. పలుచోట్ల టపాసులు కాల్చి ఆనందం వ్యక్తం చేస్తు ముందుకు సాగారు. ఈ సభ ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం తథ్యమన్నారు. అలాగే తిరుపతి రెడ్డి అధ్వర్యంలో జిల్లాలోని 2 నియోజకవర్గల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

పీసీసీ నేత మ్యాడం బాలకృష్ణ ఆధ్వర్యంలో

కాంగ్రెస్ పార్టీ ప్రతిషాత్మకంగా నిర్వహించిన తుక్కుగూడ బహిరంగ సభకు పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ అధ్వర్యంలో మెదక్ నుంచి ఆదివారం పెద్ద ఎత్తున కదలి వెళ్లారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి జనాన్ని తరలించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరయ్యే ఈ సభను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు మెదక్ నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున జనాన్ని తరలించినట్లు తెలిపారు. అన్నీ మండలాల్లో బస్‌లు, కార్లు ఏర్పాటు చేసి భారీ ఎత్తున కార్యకర్తలను బహిరంగ సభ కోసం తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పాపన్నపేట

కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ విజయభేరి సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాపన్నపేట మండలం నుంచి ఆదివారం తరలి వెళ్లారు. పాపన్నపేట డీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప జిల్లా కిసాన్ జనరల్ సెక్రెటరీ నిటలాక్షప్ప ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ కలిమ్ వార్డ్ నెంబర్ వల్లందేసి శ్రీనివాస్ మండల్ యూత్ జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ యూత్ టౌన్ అధ్యక్షుడు విట్టల్ నామాపూర్ దశరథ్ లింగమయ్య మండల యూత్ కార్యదర్శి నాగరాజు, పాపన్నపేట నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో బహిరంగ సభకు బయలుదేరారు

నవతెలంగాణ-నార్సింగి

హైదరాబాద్లోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయభేరికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన విజయభేరీ సభకు జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిల ఆదేశానుసారం మండలం నుంచి భారీగా తరలి వెళ్తున్నామన్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

హైదరాబాదులోని తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు నిజాంపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బక్కన్నగారి లింగం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన సోనియాగాంధీ బహిరంగ సభకు మండలం నుంచి నాయకులు కార్యకర్తలు భారీగా తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మండల ఉపాధ్యక్షులు అందే స్వామి, దాత్రిక మారుతి, వెంకటాపురం మధుసూదన్ రెడ్డి, కల్వకుంట మధుసూదన్ రెడ్డి, నసీరుద్దీన్, యూత్ అధ్యక్షులు రమావత్ వినోద్, కాకి రాజయ్య, భూమా గౌడ్, నరేందర్, సామల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని తుక్కుగూడలో నిర్వహిస్తున్న విజయభేరి బహిరంగ సభకు ఆదివారం మండలం నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సురేష్ శెట్కార్ జాతీయ జెండా ఎగురవేసి సభకు తరలి వెళ్లారు. పీసీసీ ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సైతం అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్, ఓబిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్, జిల్లా నాయకులు రాజేందర్ గౌడ్, జైహింద్ రెడ్డి, దానంపల్లి నారా గౌడ్, ఆత్మ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, గంగారెడ్డి,జహంగీర్, భాను గౌడ్ఆ,యా గ్రామాల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు.

ప్రజా ప్రతినిధులను అవమాన పరుస్తున్న ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం అందించకుండానే ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి వెళ్లిపోవడం ప్రజా ప్రతినిధులను అవమానపరచడమే అవుతుందని మద్దూరు వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ సమైక్య దినోత్సవం నాడు ఎంపీడీవో ప్రోటోకాల్ పాటించకుండా ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా తన ఒంటెద్దు పోకడతో తనకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ అవమాన పరుస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ మండల పరిషత్ కార్యాలయానికి రాకుంటే వైస్ ఎంపీపీ అయినా తనకు సమాచార ఇవ్వాలని ఎంపీడీవోకు తెలవదానని ఆమె ప్రశ్నించారు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం అందించకుండా ప్రోటోకాల్ పాటించని ఎంపీడీవో పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో

పెరియార్ రామస్వామి జయంతి



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఆదివారం ద్రవిడ బహుజన సామాజిక ఉద్యమ కారుడు మహనీయుడు రాజకీయ నేత పెరియార్ రామస్వామి 144వ జయంతి గజ్వేల్ పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఆదివారం బహుజన్ సమాజ్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గూడూరి కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాటికెలా ప్రకాష్ విశిష్ట అతిధులుగా జిల్లా కార్యదర్శి కొండనొల్ల నరేష్, నియోజకవర్గ ఇంచార్జి కేతోజు వినోద్ చారి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం ,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కనుగుల రమణకార్, నియోజకవర్గ కోశాధికారి మొండి కరుణాకర్, నియోజకవర్గ ఆశని కనకప్రసాద్, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు స్వామి, కుకునూరుపల్లి మండల్ అధ్యక్షులు కరుణాకర్ , ఇతర నాయకులు రాజు, వంశీ, రవీందర్ నాయకులు నితిన్ పాల్గొన్నారు.

నంగునూరులో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో ఆదివారం ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. ముదిరాజ్ రెండవ వార్షికోత్స వం సందర్భంగా మత్స్య సహకార సంఘం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లారు. స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ఇటీవల బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థులలో ముదిరాజులకు అవకాశం కల్పించలేదని ఆరోపించారు. ముదిరాజులకు 5000 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు మాకు టికెట్లు కేటాయించాలని పేర్కొన్నారు. చట్ట సభల్లో మా వాటా మాకు ఇవ్వాలని నినాదాలు చేశారు. ముదిరాజ్ లకు నామినేటెడ్ పోస్టు ఇవ్వాలి, స్థానిక సంస్థలలో కూడా మా జనభా ప్రకారం ముదిరాజులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు.

దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీదే విజయం



నవతెలంగాణ-తొగుట

రాబోయే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దే విజయమని తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి ధీమా వ్యక్తంచేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు పాల్గొనే తుక్కుగూడ విజయభేరీ సభకు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియో జకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం నుండి భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభు త్వం విస్మరించి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. సభకు వెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, బూస నిరంజన్ రెడ్డి, కొంగరి నర్సింలు,సిద్ది శ్రీనాకర్ రెడ్డి,అనిల్,లింగాల కృష్ణ,ఉప్పలయ్య, బరెంకాల స్వామి, బషీరుద్దీన్, కొండల్ రెడ్డి, ముడికే స్వామి,గుర్రం తిరుపతిరెడ్డి, ఎల్లారెడ్డి,కుంభాల రవి, కనికి స్వామి,మిద్దె సంతోష్,రాజ గౌడ్,జీడిపల్లి స్వామి,కిషన్,నాగరాజు,బాల్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలని గజ్వేల్ ఏసిపి ఎం రమేష్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించమన్నారు. వినాయక చవితి,మిలద్ ఉన్ నబీ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని, డీజే లకు, ర్యాలీలకు అనుమతి లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మహనీయుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహార పదార్థాలు పంపిణీ

నవ తెలంగాణ-గజ్వేల్

మహనీయుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహార పదార్థాలు పంపిణీ చేయడం జరిగింది.అంతరం మహనీయుల ఫౌండేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు జీడిపల్లీ సాయికుమార్, వేముల భాను ప్రసాద్ మాట్లాడుతూ ఆదివారం పలు ప్రదేశాల్లో పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేయడం జరిగింది. గజ్వేల్ పట్టణ కేంద్రం లో వున్న ఆశాజ్యోతి లో పండ్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కొమురవెల్లి, కొండ పోచమ్మ దేవస్థానం వద్ద వున్న వృద్దులకి, బిక్షటకులకి ఆహార పదార్థాలుపండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహనీయుల ఫౌండేషన్ ఉపాధ్యక్షులు సభ్యులు, సాయి, కర్ణ, ప్రవీణ్, సందీప్, రాజు, సంతోష్, భారత్, వెంకట్, సాకేత్, నవీన్, మహేష్, రాకేష్ పాల్గొన్నారు.

శ్రమదానం నిర్వహించిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మర్కుక్ : ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ మంద బాల్ రెడ్డిలు అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన మర్కుక్ గ్రామ పంచాయతీ అవరణలో ప్రదాన రోడ్ల పై శ్రమదానం సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ తో కలసి శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి విధిని విదిగా శు భ్రపరచాలన్నారు. గ్రామ ప్రజలందరూ పరిసరాల పరి శుభ్రతతో పాటు వ్యక్తి గత పరి శుభ్రత పాటించి నప్పుడే అంటు వ్యాధులు ప్రబలయన్నారు.ఈ కార్యక్రమంలో నర్సన్నపేట ఎంపీటీసి గోలి నరేందర్,వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారి, ఎంపీడీవో ప్రవీణ్,ఎంపీవో రాజలింగం,ఐకెపీ ఎంపీఎం కిరణ్,పంచాయతీ కార్యదర్శి మౌన,నాయకులు సుధాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి,మొర్సు శ్రీనివాస్ రెడ్డి, ర్యాకం స్వామి,సతీష్ గౌడ్,పుట్ట అంజనేయులు,అంగన్ వాడీ టిచర్లు శ్రీలత,జయమ్మ పంచాయతీ కార్యదర్శి మౌన,లావణ్య, తదితరులున్నారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్ : విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను వెలికితీయడంలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఎంతగానో దోహదపడుతుందని గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెంట్ మేరీస్ పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ 2016 సంవత్సరంలో దేశ వ్యాప్తంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అటల్ టింకరింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేశారన్నారు. అదే సమయంలో పాఠశాలలో2017 సంవత్సరంలో పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనివలన విద్యార్థులలో ప్రతిభ, వారిని ఇన్నోవేటర్లుగా తయారు చేయడం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నామన్నారు.2018లో ప్రభుత్వం ఏంటి మీరు పాఠశాలకు అమ్మతిచ్చిందన్నారు. నీతి అయోగ్ కి అటల్ ఇన్నోవేషన్ మిషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. మా పాఠశాల విద్యార్థులు తయారుచేసిన జిపిఎస్ ట్రాకర్, ఫారెస్ట్ ప్రొటెక్ట్ ప్రాజెక్టులు నీతి అయోగ్ ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులను ప్రాజెక్ట్ గైడ్ టీచర్ నాగలక్ష్మిని అభినందించమన్నారు. సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ ఎంపికవ్వడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు అటల్ టింకరింగ్ లో ప్రదర్శన ఇవ్వడం సంతోషమని తల్లిదండ్రులు గర్వంగా చెప్పుకుంటున్నారన్నారు ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్ : ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్లో ముందస్తు వినాయక చవితి వేడుకలను ఎస్ ఎస్ సి, సి బి ఎస్ సి ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విజయపాల్ రెడ్డి, రాయప్ప మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భద్రపదం మాసం శుక్ల చతుర్థి నాడు హస్త నక్షత్రం రోజున వినాయక చవితి పండుగను జరుపుకుంటామన్నారు. దానిలో భాగంగా పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరిస్తారన్నారు. మట్టితో తయారు చేసినటువంటి వినాయకుడి విగ్రహాలను తీసుకొచ్చి పూలు, పండ్లు, నైవేద్యాలను సమర్పించి పండుగను చిన్నారులు ఘనంగా నిర్వహిస్తారన్నారు. పండుగ విశిష్టత తెలియజేస్తూ విఘ్నేశ్వరుని పూజించిన తర్వాతనే ఏ కార్యక్రమమైనా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రజలు సకల శుభాలు సుఖసంతోషాలు జరగాలని కోరుకుంటారని,ప్రతి కుటుంబం పర్యావరణ పరిరక్షణ కొరకై మట్టి తో తయారుచేసిన విగ్రహాలని తమ నివాసాలలో పెట్టుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన తెలిపిన అంగన్వాడి ఉద్యోగులు



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులు 7వ రోజు సమ్మె సందర్భంగా వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం సీఐటీయూ అనుబంధ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడుతూ తమ సమస్యలు ఈ ప్రభుత్వానికి కనపడడం లేదని, వినిపించడం లేదని రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అంగన్వాడీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పెద్ద ఎత్తున సమ్మె చేస్తున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కదలిక లేకపోవడం బాధాకరం అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనాలు 26, వేల రూపాయలను నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న సేవలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించాలని అంగన్వాడి ఉద్యోగులు నిరంతరం ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా ఉంటూ అనేక సేవలందిస్తున్నారని తెలిపారు. కానీ ఈ సేవలు చేస్తున్న అంగన్వాడీలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించకపోవడం దుర్మార్గం అన్నారు.ఇప్పటికైనా మా యొక్క న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని లేనియెడల తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేసి హక్కులు సాధించుకునే వరకు సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు మంజుల, సువర్ణ, శ్యామల, కల్యాణి, లక్ష్మి, భవాని, భారతీ, నవనీత, రాధిక, అనిత తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే పూజించాలి

- మంత్రి హరీశ్ రావు



నవ తెలంగాణ - సిద్దిపేట

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడిన రంగురంగుల వినాయక విగ్రహాలు పర్యావరణానికి విఘాతం కలిగిస్తాయని మంత్రి హరీశ్ రావు అన్నారు. పట్టణంలో గాంధీ చౌక్‌లో అమర్నాథ్ అన్నదానం ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు జిల్లా చైర్పర్సన్ రోజా రాధాకృష్ణ, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, నిత్య అన్నదాన సమితి సభ్యులతో కలసి మంత్రి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతున్ని ఎంత భక్తితో పూజిస్తామనేది ముఖ్యం కానీ రంగులు ముఖ్యం కాదని అందరూ మట్టి వినాయకులనే పూజించాలని అన్నారు. ప్రతి సంవత్సరం మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న అమర్నాథ్ అన్నదాన సేవ సమితి అభినందనీయమని అన్నారు. మంచు కొండలలో దక్షిణ భారతదేశం వారికే కాకుండా ఉత్తర భారతదేశం వారికి కూడా ఉచితంగా అన్నదానం చేస్తూ అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ఆదర్శంగా నిలుస్తుందనీ అన్నారు. సమితి సేవలను గుర్తించి అయోధ్య రామాలయ నిర్మాణ ట్రస్ట్ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా అన్నదానం చేసేందుకు సంస్థకు ప్రత్యేకంగా ఆహ్వానం పంపిందనీ, ఇది మన అందరికీ గర్వకారణమని అన్నారు. అమర్నాథ్ అన్నదాన సేవా సమితి భవన నిర్మాణానికి స్థలం సేకరించడం పూర్తయిందనీ, త్వరలోనే భవన నిర్మాణాన్ని ప్రారంభించుకుందామన్నరు. ఈనెల 30, అక్టోబర్ ఒకటి, రెండు తేదీలలో చాగంటి కోటేశ్వరరావు సిద్దిపేటలో ప్రవచనాలు చేస్తారని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉప్పల భూపతి, నేతి కైలాసం, చీకోటి మధుసూదన్, కుమ్మరి కుంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవాదళ్ మర్కుక్ మండల అధ్యక్షులుగా వనం అంజనేయులు యాదవ్



నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మర్కుక్ మండలాధ్యక్షులుగా దామరకుంట గ్రామానికి చెందిన వనం అంజ నేయులు యాదవ్ ను నియమిస్తూ సేవాదళ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి నియమిస్తూ నియమాక పత్రం అందజేశారు.శనివారం కాంగ్రెస్ పార్టీ దామరకుంట గ్రామాధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మర్కుక్ మండలాధ్యక్షులు వనం అంజనేయులు యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దామరకుంట గ్రామ ఉపాధ్యక్షులు బక్కల ప్రభు,యూత్ అధ్యక్షులు బి. శ్యామ్ ప్రసాద్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ఎన్.రమేష్ యాదవ్, కార్యదర్శులు పి.శంకర్ యాదవ్, పరమేష్ చారి,అఖిల్,లక్ష్మన్,తదితరులున్నారు

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం











నవ తెలంగాణ-సిద్దిపేట : తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ కార్యా లయంలో జాతీయ జెండాను జెడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ ఆవిష్కరించా రు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జెడ్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు : జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా మద్దూరు, దూళ్మిట్ట మండలాల్లోని అన్ని గ్రామాలలో ఘనంగా జాతీయ జెండాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మద్దూరు,దూళ్మిట్ట తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లు హనుమంత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, మద్దూరు, కూటిగల్ , వల్లంపట్ల, మర్మముల, రేబర్తి, గాగిల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జనార్దన్ రెడ్డి,దోమ బాలమణి బాలకృష్ణ, ఆలేటి రజిత యాదగిరి, సుందరగిరి స్రవంతి పరశు రాములు గౌడ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్ , ఉప సర్పంచ్ మేక మాధవి గోపాల్, లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు

నవతెలంగాణ-మర్కుక్ : జాతీయ సమైక్యతా దినోత్సవాలలో బాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, తహశీల్దారు కార్యాలయ వద్ద తహశీల్దారు చంద్రశేఖర్ రావు, మర్కుక్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,అయాగ్రామ పంచాయతీ కార్యాలయల వద్ద సర్పంచులు జాతీయ జెండా ను ఎగర వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదేండ్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడెద్దులుగా దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, నర్సన్నపేట ఎంపీటీసి గోలి నరేందర్,వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారి, ఎంపీడీవో ప్రవీణ్,ఎంపీవో రాజలింగం,ఐకెపీ ఎంపీఎం కిరణ్,ఆర్ఐ నర్సింలు, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, ప్రభాకర్,జగన్,నర్సింలు,పంచాయతీ కార్యదర్శి మౌన,నాయకులు సుధాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి,మొర్సు శ్రీనివాస్ రెడ్డి, ర్యాకం స్వామి,సతీష్ గౌడ్,పుట్ట అంజనేయులు,అంగన్ వాడీ టిచర్లు శ్రీలత,జయమ్మ, పంచాయతీ కార్యదర్శి మౌన,లావణ్య, తదితరులున్నారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి : జాతీయ సమైక్యత దినోత్సవన్ని పురస్కరించుకొని మిరుదొడ్డి , అక్బర్ పేట భూంపల్లి మండలంలో జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచుకున్నారు. మండలంలోని మల్లుపల్లి, మిరుదొడ్డి , చెప్యాలా, రుద్రారం, కొండాపూర్, అల్వాల్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ పెద్ది కవిత రాజు, కిష్టయ్య లక్ష్మీ యాదగిరి సిద్ది భారతి భూపతి గౌడ్‌ల ఆధ్వర్యంలో జాతీయ జెండా నెరవేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమర్, దిలీప్ రెడ్డి కనకరాజు వార్డ్ మెంబర్స్ రాజు, గుండం కనకవ్వ, భూపాల్, బిమరి యాదగిరి, చంద్రారెడ్డి, బాలరాజు, వినోద్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ లో జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం వివిధ ప్రభుత్వ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమీకృత భవన కార్యాలయం ఎదుట డి ఏ ఓ అహ్మద్ ఖాన్ జెండా ఆవిష్కరణ చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న జాతీయ జెండాను పరిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో లాకవత్ మానస సుభాష్ జాతీయ జెండాను పరిష్కరించారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు














నవతెలంగాణ-మిరుదొడ్డి : అక్బరుపేట భూంపల్లిలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని అక్బరుపేట భూంపల్లి మండల కేంద్రంలోని విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా వేడుకలు నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. విశ్వకర్మ చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి పుష్పాలు అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్బర్ పేట భూంపల్లి విశ్వకర్మ మండల అధ్యక్షుడు భాస్కర్ చారి, సర్పంచ్ సరూప బుచ్చయ్య లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది నర్సింలు, అక్బర్ పేట ఉపసర్పంచ్ నరేష్ గౌడ్, విశ్వకర్మ ఉపాధ్యక్షులు నర్సింలు చారి,ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ చారి,సంయుక్త కార్యదర్శి దుర్గా చారి,కోశాధికారి రంజిత్ కుమార్ చారి, సలహాదారులు చంద్రమౌళి చారి, సలహాదారులు లక్ష్మీనారాయణ చారి,విశ్వకర్మ సభ్యులు బాలకిషన్ బాల్ చారి,యాదగిరి, విట్టల్,నరేష్, భాను,భూమయ్య,రాములు, రాము,బాలచంద్రం, అనిల్,బ్రహ్మచారి, లక్ష్మణ్ చారి, బాలకృష్ణ, బ్రహ్మచారి, పూర్ణచందర్,బ్రహ్మం, ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు : మండలంలోని లద్నూరు గ్రామంలో విశ్వకర్మ జయంతిని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ జీడి కంటి సుదర్శన్ ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రకటించడం హర్షనియమని ఆయన అన్నారు, పోతులూరి వీరబ్రహ్మం గారు చెప్పినట్టుగానే కాలజ్ఞానం నడుస్తుందని ఆయన తెలిపారు. విశ్వకర్మలు అంచలంచలుగా అన్ని రంగాలలో రాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అన్నోజు కనకాచారి, కార్యదర్శి అన్నోజు భాస్కర్, సలేంద్రి బ్రహ్మయ్య, అన్నోజు శ్రీనివాస్, కృష్ణమూర్తి, బ్రహ్మయ్య, మల్లేశం, పోలోజు మల్లయ్య, అన్నోజు గోవింద చారి, బ్రహ్మచారి, రమేష్ చారి , వడ్లూరిజగదీశ్వర్ చారి, సలేంద్రి సుధాకర్, వడ్లూరి సంపత్ కుమార్, అన్నోజు అజయ్ కుమార్, అర్చకులు నవీన్ శర్మ , తదితరులు పాల్గొన్నారు

నవ తెలంగాణ- గజ్వేల్ : గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకమైన పూజలు చేసి ఆశీర్వాదాలు నాయకులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ సంఘం అధ్యక్షుడు గడియారం వెంకట చారి, ఉపాధ్యక్షుడు స్వామి చారి ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసింహ చారి, వెంకటేష్ చారి, కొక్కొండ శ్రీనివాస్ చారి, లక్ష్మణ్ చారి, ధర్మయ్య చారి తదితరులున్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : ఏ స్వార్థం లేకుండా సమాజానికి నిత్యం సేవ చేసిన వ్యక్తి విశ్వకర్మలు అని, రైతులకు క్రరు నాగలి పనిముట్లు తయారు చేసిన వారు విశ్వకర్మలు అని మర్కుక్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు రాళ్ల బండి ఆంజనేయులు చారి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన మర్కుక్ లో విశ్వకర్మ జయంతి సందర్భంగా, మర్క్యూక్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ఆవరణంలో విశ్వకర్మ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికి మూలం విశ్వకర్మ, విశ్వకర్మ లేనిదే విశ్వంబు లేదన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ గుప్తా, బుచ్చయ్య పంతులు, బాబు చారి, శివ చారి, మహేష్ చారి, వినయ్ చారి, సాయి చారి, వెంకటేశ్ చారి,కనకాచారి, కర్ణాకర్, సాయి, నవీన్, బ్రహ్మచారి, శ్రీకాంత్ రెడ్డి తదితరులున్నారు.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్ : సెప్టెంబర్ 17ను విశ్వ కర్మ జాతీయ కార్మిక దినోత్సవం ఘనంగా జరుపుకున్నామని రాణే పరిశ్రమ బి.యం.యస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీశైలం , వర్కింగ్ ప్రెసిడెంట్ సల్ల శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం రాణే పరిశ్రమ వద్ద కార్మికుల నాయకులతో సమావేశం అయ్యారు. అనంతరం విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమ దగ్గర 17 సెప్టెంబర్ ఆదివారం జరిగే విశ్వకర్మ జయంతిని జాతీయ కార్మిక దినోత్సవంగా ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బి.యం.యస్ యూనియన్ నాయకులు యస్.కె.నజీర్ , పులుగం శ్రీనివాస్, కె.పరశురామ్ , బి.రాములు , వి.యాదగిరి , కె.దేవేందర్ , డి.కిష్టయ్య , యం.దేవయ్య , బి.శివకుమార్ , కె.కనకయ్య , బి.శ్రీనివాస్ , పల్లె మల్లేష్ , టి.శ్రీనివాస చారి , యండి.ఇమామొద్దీన్ , కిషోర్ బాబు , యు.మల్లయ్య , కె.విజయ్ కుమార్ , యం.బాలయ్య , యస్. నర్సింలు , జి.రంగయ్య , యండి.కుతుబుద్దీన్ , యస్. సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం





నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ దామరకుంట గ్రామాధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్ అధ్వర్యంలో,మండల కేంద్రమైన మర్కుక్ లో బిజెపి మర్కుక్ మండలాధ్యక్షులు టి.రమేష్ గుప్తా ఆద్వర్యంలో వేరు,వేరుగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాడు నైజాం ప్రభుత్వం హయాంలో మన ప్రాంతం ఎన్నో అరాచకాలకు, అకృత్యాలకు,అణచివేతలకు గురికావడం జరిగాయని గుర్తు చేశారు.ప్రధాని నెహ్రూ, అప్పటి హోం మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ , సైనిక చర్య వల్ల మన ప్రాంతం భరత దేశంలో విలీనం కావడం జరిగిందన్నారు

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణ మండల అధ్యక్షులు ఉప్పల మదుసుదన్ పంజాల అశోక్రహ గౌడ్ అద్వర్యంలో గజ్వేల్ బిజెపి కార్యలయం ముందు జెండా ఆవిష్కరించడం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏల్లు రాంరెడ్డి అసెంబ్లీ విస్తారక్ అనుష్ యాదవ్ అసెంబ్లీ కో కన్వీనర్ లు మహేష్. సురేష్ జగదెవుపుర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పట్టణ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ కిసాన్ మోర్చ టౌన్ అధ్యక్షులు ఏగోండ బిజెపి టౌన్ ఉపాధ్యక్షులు విజయ్ మండల కార్యదర్శి స్వామి అసెంబ్లీ మీడియా కన్వీనర్ ఆనంద్ బిజెవైయం టౌన్ ప్రధానకార్యదర్శి డీల్లి మండల పట్టణ నాయకులు జయప్రకాష్ .సంతోష్ మహేష్ మదు తదితరులు పాల్గొన్నారు.

లక్షా యాభై వేల మెజార్టీతో గెలిపిస్తాం

నవతెలంగాణ - చిన్నకోడూరు

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని లక్షా యాభై వేల మెజార్టీతో గెలిపిస్తామని ఎంపీపీ మాణిక్య రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు. ఎంపీపీ ఉపాధ్యక్షులు కీసరి పాపయ్య సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్ చంద్ర ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్, గంగాపూర్ సొసైటీ చైర్మన్ కనకరాజు, అల్లిపూర్ సొసైటీ చైర్మన్ సదానందం గౌడ్, రైతు సమన్వయం జిల్లా సభ్యులు వెంకటేశం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండం రవీందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంటయ్య, భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షులు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నేటికీ అమలుకాని విద్యాశాఖ మంత్రి హామీ

శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ దాసరి కళావతి



నవతెలంగాణ-చేర్యాల

పెరిగిన వేతనంతో పాటు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని జూలై నెలలో మధ్యాహ్న భోజన కార్మికులకు విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీ నేటికీ అమలు కాలేదని వెంటనే అమలు చేయాలని శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ దాసరి కళావతి డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల చేర్యాల మండల కమిటీ సమావేశం మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో కళావతి మాట్లాడుతూ పెరిగిన వేతనం తోపాటు పెండింగ్ బిల్లులను చెల్లించాలని మంత్రి, అధికారులను అనేకసార్లు కలిసినప్పటికీ మాటలు చెబుతున్నారే తప్ప ఆచరణలో అమలు కావడంలేదని, కాలయాపన చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన వేతనం చెల్లించేందుకు వెంటనే బడ్జెట్ విడుదల చేసి పెండింగ్ బిల్లును క్లియర్ చేయాలని లేనియెడల ఈ నెల 28 నుంచి వంటలను నిలిపివేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో వజ్రమ్మ, మల్లయ్య, పద్మ భాగ్యలక్ష్మి, గంగ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణింపు



నవ తెలంగాణ - సిద్దిపేట

మహిళలు ఓపిక, సహనంతో అన్ని రంగాలలో రాణిస్తున్నారని, గాంధీ ఆసుపత్రిలో 80 శాతం మంది బాలికలే విద్యను అభ్యసిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. విపంచి కళానిలయంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దుర్గబాయి మహిళా, శిశువు వికాస కేంద్రం సంగారెడ్డి ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ, బ్యూటీషియాన్ శిక్షణ పూర్తి చేసుకున్న కిశోర బాలికలకు రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఆకుల లలిత తో కలిసి మంత్రి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శిక్షణ ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను మర్చిపోకుండా ఉపయోగించి ఆర్థికంగా ఎదగాలన్నారు. కుట్టు మిషన్లు కొనుగోలు మరియు బ్యూటీ పార్లర్ ఏర్పాటుకు బ్యాంక్ ల ద్వారా లోన్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తా అని హామీ ఇచ్చారు. సెట్విన్ మరియ యుబీఐ వారు ఇచ్చే ట్రయినింగ్ కార్యక్రమంలో మరింత శిక్షణ తీసుకోని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనీ సూచించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

డెంగీ పంజా



- పదుల సంఖ్యలో రోగులు
- ప్రయివేటు ఆసుపత్రిలో రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల ఖర్చు.
- ప్రభుత్వ ఆసుపత్రికి అడపదడపా రోగుల సంఖ్య

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో డెంగీ వ్యాధి జడలు విప్పుతోంది. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులకు డెంగీ లక్షణాలతో బాధితులు క్యూ కడుతున్నారు. గజ్వేల్ ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో నిత్యం 20-30 మంది డెంగీ లక్షణాలతో వెళ్తున్నారు. ఇటీవల వరుసగా 10 రోజుల పాటు భారీ వానలు కురిశాయి. మరోవైపు హైదరాబాద్ లోనూ కేసుల సంఖ్య పెరుగుతోంది. ఈ ఏడాదిలో ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కలిపి డెంగీ కేసులు అధికమైనట్లు తెలుస్తోంది. గజ్వేల్ ఆసుపత్రికి ప్రతి 20 ఓపీ కేసుల్లో 3-5 మందికి డెంగ్యూ నిర్ధారణ కేసులు వస్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. ఆగస్టు, సెప్టెంబరులో కేసుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వైద్యులు అంటున్నారు. డెంగ్యూ బారిన పడి చికిత్స తీసుకోవడం కంటే.. ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యాధి సోకకుండా ఎవరికి వారు కాపాడుకోవచ్చునని సూచిస్తున్నారు.డెంగ్యూ వ్యాధి వల్ల ప్లేట్‌లెట్లు తగ్గడం కంటే రక్తపోటు వస్తుంది. జ్వరం వచ్చి తగ్గుముఖం పట్టినప్పుడు ప్లేట్‌లెట్లు తగ్గడం, బీపీ పడిపోవడం వంటివి జరుగుతుంటాయి. రోగుల్లో రక్తపోటు పర్యవేక్షిస్తూ.. తగ్గితే వెంటనే ఫ్లూయిడ్స్ అందించాలని డాక్టర్లు చెపుతున్నారు. కొందరిలో ఒకటి రెండు రోజుల పాటు జ్వరం వచ్చి తగ్గిపోతుంది. కొందరిలో తీవ్రమైన తలనొప్పి, జ్వరం, వెన్నెముక, కండరాళ్ల నొప్పులు, కనుగుడ్ల వెనుక భాగంలో నొప్పి ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి లక్షణాలతో జ్వరం వస్తే.. వెంటనే ఎన్ఎస్1 యాంటిజెన్ పరీక్ష చేయించుకోవాలని ఆరోగ్య నిపుణలు చెబుతున్నారు.

గజ్వేల్ నియోజకవర్గంలో డెంగీ పరిస్థితి..

గజ్వేల్ నియోజకవర్గం లో 8 మండలాలు ఉన్నాయి. 8 మండలాల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో నమోదైన డెంగు కేసులు ఇలా ఉన్నాయి.గజ్వేల్ మండలపరిదిలో రెండు నెలల నుండి 8 డెంగ్యూ కేసులు నమోదైనట్లు వైద్యులు తెలిపారు. అంతేకాకుండా కొండపాక మండలంలో ఒకటి, జగదేపూర్ మండలంలో ఒకటి, మిగతా మండలాలు ములుగు,మార్కుక్,వర్గల్, తూప్రాన్, కుకునూర్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ కేసులు నమోదు కాలేదు.

డెంగీ జ్వరం చికిత్స

డెంగీ ఇన్ఫెక్షన్ చికిత్సకు నిర్దిష్టమైన ఔషధం లేదు. డెంగీ జ్వరం ఉందని అనుకుంటే, విశ్రాంతి తీసుకోవాలి. పుష్కలంగా ద్రవాలు త్రాగాలి. మూత్రవిసర్జన తగ్గడం, నోరు ,పెదవులు పొడిబారడం, నీరసం,గందరగోళం, జలుబు,చేతులు, కాళ్లు బిగుసుకుపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.ఓవర్-ది-కౌంటర్ ఔషధం పారాసెటమాల్ కండరాల నొప్పి, జ్వరాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. కానీ డెంగ్యూ జ్వరం ఉంటే, డెంగ్యూ జ్వరం రక్తస్రావం సమస్యలు అధికమవుతాయి. ఈ ప్రమాదాన్ని నివారించడానికి డాక్టర్ సలహా లేకుండా పారాసెటమాల్ మినహా ఇతర మందులను తీసుకోకూడదు.జ్వరం తగ్గిన మొదటి 24 గంటల్లో అనారోగ్యంగా అనిపించడం ప్రారంభిస్తుంది. డెంగీ జ్వర సమస్యల కోసం తనిఖీ చేయడానికి వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి.

డెంగీ జ్వరాన్ని ఎలా నివారించాలి

డెంగీ జ్వరాన్ని నివారించడానికి ఉత్తమ మార్గం సోకిన దోమల నుండి కాటును నివారించడం.ఇంటి లోపల దోమ తెరలను ఉపయోగించండి. బయట ఉన్నప్పుడు, పొడవాటి చేతుల చొక్కా, పొడవాటి ప్యాంటును సాక్స్‌లోఉంచిధరించండి. అందుబాటులో ఉంటే, ఇంట్లో ఎయిర్ కండిషనింగ్ ఉపయోగించండి.విండో, డోర్ స్క్రీన్‌లు సురక్షితంగా,రంధ్రాలు లేకుండా ఉన్నాయని నిర్ధారించుకోండి. నిద్రపోయే ప్రదేశంలో స్క్రీన్ లేదా ఎయిర్ కండిషన్ చేయకపోతే, దోమతెరను ఉపయోగించండి. డెంగ్యూ లక్షణాలు ఉంటే, మీ వైద్యుడిని సంప్రదించండి.దోమల జనాభాను తగ్గించడానికి, దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను వదిలించుకోండి. బహిరంగ పక్షి స్నానాలు పెంపుడు జంతువుల నీటి వంటలలో నీటిని క్రమం తప్పకుండా మార్చండి.బకెట్ల నుండి నిలిచిపోయిన నీటిని ఖాళీ చేయండి. ఇంట్లో ఎవరికైనా డెంగ్యూ జ్వరం వచ్చినట్లయితే, మిమ్మల్ని ,ఇతర కుటుంబ సభ్యులను దోమల నుండి రక్షించుకోవాలి. మీరు చేసే ప్రయత్నాల గురించి ప్రత్యేకించి అప్రమత్తంగా ఉండండి. వ్యాధి సోకిన కుటుంబ సభ్యుడిని కుట్టిన దోమలు మీ ఇంటిలోని ఇతరులకు ఇన్ఫెక్షన్ వ్యాపిస్తాయి.

డెంగీ జ్వరం లక్షణాలు

డెంగీ జ్వరం అనేది బాధాకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి. రెండవసారి డెంగ్యూ వైరస్ సోకిన వ్యక్తులు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం చాలా ఎక్కువ. డెంగ్యూ జ్వరం లక్షణాలు అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, కండరాలు,కీళ్ల నొప్పులు. కొన్ని తీవ్రమైన కేసులు రక్తస్రావం షాక్‌కు దారితీస్తాయి, ఇది ప్రాణాంతకమవుతుంది.

డెంగీ జ్వరం కారణాలు

డెంగీ జ్వరం నాలుగు దగ్గరి సంబంధం ఉన్న డెంగ్యూ వైరస్‌లలో ఏదైనా ఒక దాని వల్ల వస్తుంది. ఈ వైరస్‌లు వెస్ట్ నైల్ ఇన్ఫెక్షన్,ఎల్లో ఫీవర్‌కి కారణమయ్యే వైరస్‌లకు సంబంధించినవి.సోకిన వ్యక్తి చుట్టూ ఉండటం తో మీరు డెంగీ జ్వరం పొందలేరు. బదులుగా, డెంగ్యూ జ్వరం దోమల కాటు ద్వారా వ్యాపిస్తుంది. సోకిన దోమ మరొక వ్యక్తిని కుట్టినప్పుడు, వైరస్ ఆ వ్యక్తి రక్తప్రవాహంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది.మీరు డెంగ్యూ జ్వరం నుండి కోలుకున్న తర్వాత, మీకు సోకిన వైరస్‌కు దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి ఉంటుంది - కానీ ఇతర మూడు డెంగ్యూ జ్వరం వైరస్ రకాలకు కాదు. భవిష్యత్తులో మీరు ఇతర మూడు రకాల వైరస్‌ల ద్వారా మళ్లీ సోకవచ్చని దీని అర్థం. మీకు రెండవ, మూడవ లేదా నాల్గవ సారి డెంగీ జ్వరం ఉంటే, తీవ్రమైన డెంగ్యూ జ్వరం వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

డెంగీ జ్వరం నిర్ధారణ

డెంగీ వైరస్ లేదా ప్రతిరోధకాలను తనిఖీ చేయడానికి రక్త పరీక్షలతో వైద్యులు డెంగీ సంక్రమణను నిర్ధారిస్తారు. మీరు ప్రయాణం తర్వాత అనారోగ్యంతో ఉంటే, మీ వైద్యుడికి చెప్పండి. ఇది డెంగ్యూ ఇన్ఫెక్షన్ వల్ల మీ లక్షణాలు సంభవించిన సంభావ్యతను అంచనా వేయడానికి మీ వైద్యుడిని అనుమతిస్తుంది. డెంగీ జ్వరాన్ని నిర్ధారించడానికి వైద్యులు రక్త పరీక్షల కలయికను సూచించవచ్చు. వైరస్‌కు శరీరం రోగనిరోధక ప్రతిస్పందన సంక్లిష్టమైనది డైనమిక్‌గా ఉంటుంది.

పరిశుభ్రత పాటించాలి



ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే సమయం వర్షాకాలం. ప్రస్తుతం అన్ని వ్యాధులు ఈ కాలంలో అధికమవుతాయి. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు అధికమవవు. అంతేకాకుండా ఇంటిలో దోమలు రాకుండా దోమతెరలు కాయిల్స్ ఆల్ అవుట్ వంటి లిక్విడ్లను సాయంత్రం పూట వాడాలి. డెంగ్యూకు ప్రధాన కారణం దోమ కాటుకు గురవడం. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి దోమ ఇంటివైపు కన్నెత్తి కూడా చూడకుండా ఉంటుంది. అధిక తలనొప్పి, అలసట, కాళ్లు లాగడం, వంటి నొప్పులు, ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని ఆయన కోరారు.

- సాయికిరణ్, గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్

తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని పోరాటాలు నిర్వహించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు దాసరి కళావతి



నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి కళావతి పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం చేర్యాల మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య స్థూపానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ సాయుధ పోరాటంలో తెలంగాణ ప్రాంతంలో 45 వేల మంది పోరాట యోధులు నేలకొరిగారని 10 లక్షల ఎకరాల భూమి పేదలకు దక్కిందని అన్నారు. నాటి పోరాటంలో అసలే లేని వారు నేడు అధికారంలో ఉండి చరిత్రను వక్రీకరిస్తున్నారని దీనిని ప్రజలు తీవ్రంగా ఖండించాలన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర పాలకులు నాడు సాధించుకున్న భూములను కాజేయాలని అనేక కుట్రలు పన్నుతున్నారని, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు దక్కాల్సిన భూములను అమ్ముకొని సొమ్ము చేసుకుంటుందని, పేదల భూములను అప్పనంగా కాజేయాలని చూస్తున్నారని తెలిపారు. పేదలకు ఎర్రజెండా అండగా ఉంటుందని ఎర్రజెండా వెలుగులో దోపిడీ శక్తులను, సహజ వనరులను దోచుకునే కార్పొరేట్ శక్తులను ఐక్యంగా ఎదిరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బండకింది అరుణ్ కుమార్,సనాది భాస్కర్, రాళ్లబండి నాగరాజు,దర్శనం రమేష్,బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

దున్నపోతుకు వినతి



నవతెలంగాణ-తొగుట

అంగన్వాడీలు సమ్మె చేస్తు న్న ప్రభుత్వం మొద్దు నిద్ర పో తుందని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఆరోపించారు. ఆదివారం అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 7వ రోజుకు చేరింది.ఇందులో భాగంగా వారు దున్నపోతుకు వినతిపత్రం అందజేసి నిర సన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించా లని సమ్మె చేస్తున్న అంగన్వాడీ లపై ప్రభుత్వం కక్షపురితంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీలుగా అనేక సమస్యలు ఎదుర్కొంటునే అనారోగ్యం బారిన పడుతున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాకు తగిన న్యాయం చేయాలని కోరారు. శోభ,బాలమని,రేణుకా,రజిత, విజయ,భాగ్య,మరియా,కనక లక్ష్మిభాగ్యలక్ష్మి, కవిత,వాణిశ్రీ తదితరులు ఉన్నారు.

చేర్యాలను ప్రభుత్వం వెంటనే రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమిగారి మనోహర్



నవతెలంగాణ-చేర్యాల

ఏమాత్రం ఆలస్యం చేయ కుండా ప్రభుత్వం చేర్యాలను వెంటనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని చేర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమిగారి మనోహర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామానికి చెందిన జేఏసీ నాయకులు కూర్చున్నారు.వారికి జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్, కో చైర్మన్ ఆగంరెడ్డి లు పూల మాల వేసి దీక్షలను ప్రారంభించారు. చేర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూమిగారి మనోహర్ దీక్ష కు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఎంతో చరిత్ర కలిగిన చేర్యాల నేడు అస్తిత్వాన్ని కోల్పోయి అశాస్త్రీయంగా విభజించబడి ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగిందన్నారు.ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని వెంటనే ప్రభుత్వం,సీఎం కేసీఆర్ గుర్తించి రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు.దీక్షలో రామ్ సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, బోయిని మల్లేశం, తాడూరి మల్లేశం, తాడూరి నరేష్, దాసరి మహేష్ పాల్గొనగా కొమురవెల్లి దేవస్థానం కమిటీ డైరెక్టర్ కందుకూరి సిద్ధిలింగం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి, మానవత యువజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అంబటి అంజయ్య గౌడ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బండారి సిద్దయ్య సంఘీభావం తెలిపారు.

స్వచ్ఛతకు ప్రాధాన్యతనిద్దాం



నవ తెలంగాణ -దుబ్బాక

దుబ్బాక పట్టణాన్ని సుం దరంగా తీర్చిదిద్దేందుకు పరిస రాలను పరిశుభ్రంగా ఉంచు తూ స్వచ్ఛతకు ప్రాధాన్యతని ద్దామని మున్సిపల్ పరిధిలోని ప్రజలు సహకరించాలని చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి కోరారు. తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం 'స్వచ్ఛ సర్వేక్షన్' ర్యాలీని మున్సిపల్ చైర్మన్ గన్నె వనిత భూమిరెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక పట్టణంలోని పలు వీధుల గుండా నిర్వహించారు .తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద చీపురుపట్టి రోడ్డును శుభ్రం చేశారు.కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,ఎంపిపి కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,వైస్ ఎంపిపి అస్క రవి,మున్సిపల్ కౌన్సిలర్లు మూర్తి సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి,దుబ్బాక బాలకృష్ణ గౌడ్,కో -ఆప్షన్ సభ్యులు,వర్క్ ఇన్స్పెక్టర్ బుస ప్రవీణ్,ఇంచార్జీ శానిటరీ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్,బిఆర్ఎస్ నాయకులు అధికం బాలకిషన్ గౌడ్, గొనేపల్లి సంజీవరెడ్డి, పులిగారి ఎల్లం,పొలబోయిన నారాగౌడ్, నియోజకవర్గ హార్ట్ వర్కర్ పండు,మున్సిపల్ సిబ్బంది,పలువురు పాల్గొన్నారు.

సత్యం చారికి ఘన సన్మానం



నవతెలంగాణ-తొగుట

విశ్వకర్మ వృత్తి నైపుణ్యంతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకొని గ్రామానికి గొప్ప పేరు తెచ్చిన సత్యంకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలి యజేస్తున్నామని ఏఎంసీ చైర్మన్ దోమల కొముర య్య అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని కాన్గల్ గ్రామానికి చెందినా సత్యం చారికి ఇటీవల విజయవాడలో జరిగిన విశ్వకర్మ లెజెండరీ జాతీయ విశ్వకర్మ వృత్తి నైపుణ్యంలో గుర్తింపులో భాగంగా స్వర్ణ నంది అవార్డు అందు కున్నాడు.విశ్వకర్మ జయంతి సందర్బంగా కాన్గల్ గ్రామ ప్రజల సమక్షంలో ఆయనను ఘనంగా సన్మానించారు.అనంతరం ఏఎంసీ చైర్మన్ మాట్లా డుతూ విశ్వకర్మ వృత్తి నైపుణ్యంతో జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం గొప్ప విషయం అన్నారు.గ్రామానికి ఎంతో పేరు, ప్రఖ్యాతులు తెచ్చి పెట్టిన సత్యం చారికి గ్రామ ప్రజల తరపున కృత జ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. విశ్వకర్మల పాత్ర మన దేశంలో ఎంత ప్రాముఖ్యమైనదని పేర్కొన్నారు. పిఏసిఎస్ డైరెక్టర్ చింతమడక శ్రీధర్, గ్రామ ఉప సర్పంచ్ మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్య క్షుడు ముడికె కనకయ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షులు మాధవ రెడ్డి గారి తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిట్ల బైరయ్య, మాదారం ప్రశాంత్, విశ్వకర్మ సంఘం సభ్యులు బాబు, చారి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని ఖాతా గ్రామానికి చెందిన ఎల్ల వజ్రవ్వ శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందినట్లు గ్రామ సర్పంచ్ చల్ల దశమంత్ రెడ్డి తెలిపారు. వారి కుటుంబానికి రెడ్డి సంఘం సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రెడ్డి సంఘం సభ్యులు వారి కుటుంబానికి ఐదు వేల రూపాయలు అందజేశారు. రెడ్డి సంఘం అధ్యక్షుడు రొడ్డ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కత్తుల చంద్రా రెడ్డి, సంఘం సభ్యులు, సర్పంచ్ చల్ల దశమంతారెడ్డి పాల్గొన్నారు.

బాధపడొద్దు అండగా ఉంటా

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన వెంకటాపూర్ మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి కుమారుడు వెంకటరమణ రెడ్డి కుటుంబాన్ని ఆదివారం మంత్రి హరీష్ రావు పరామర్శించారు. అధైర్య పడద్దని అన్ని విధాల ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. వీరితోపాటు సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మి మల్లయ్య, ఎంపీటీసీ ఎల్లం, మాజీ సర్పంచులు ముత్యాల దేవేందర్ రెడ్డి, రాజ్ మహ్మద్ ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డీఆర్డీవో

నవ తెలంగాణ సిద్ధిపేట కలెక్టరేట్

నూతన జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారిగా నియామకమైన జయదేవ్ ఆర్యా ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. డిఆర్డిఓ గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇదివరకు సంగారెడ్డి జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధిశాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన పదోన్నతిపై జిల్లాకు వచ్చారు.

గణేష్ చిత్రపటం ఆవిష్కరణ

నవ తెలంగాణ - సిద్దిపేట

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో శుభం గణేషం క్యాన్వాస్ చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముందుగా అందరికీ వినాయకచవితి శుభాకాం క్షలనీ తెలిపారు. పండుగలు సంస్కృతి, సంప్రదాయా లను కళావంతం చేస్తాయని, విఘ్నేశ్వరుని పూజించి విఘ్నాలను తొలగించుకొని శుభకార్యాలు ప్రారంభిస్తారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ గ్రెట్ రూబినారుస్తుం, మహ్మద్ సాధిక్, ఎండి రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతుల పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో మట్టి గణపతులను పూజించాలని ఆదివారం టీహెచ్ఆర్ సేన ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశాలతో పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఉద్దేశ్యంతో కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ వంగ కుమార్, ఉప సర్పంచ్ ఓజాల్, ఎంపీటీసీ తులసి పరమేశ్వర్, రైతు సమన్వయ అధ్యక్షులు ఐలయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వర్ధోలు వేణు చక్రవర్తి,బీఆర్ఎస్వీ నాయకులు ఇమ్రాన్, సాగర్, సంపత్, అమరేందర్, చిన్న, సొహేల్, మహేష్, సంపత్, రాకేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల అయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ అధ్వర్యంలో ఆదివారం వియబేరి సభకు తరలివెళ్లారు. మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి తదితరులు వెళ్లారు.

అమరుల త్యాగం మరువలేనిది

రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

అమరుల త్యాగం మరువలేనిదని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నాటి వీరయోధులైన కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, రావి నారాయణరెడ్డి, స్వామి రామానంద తీర్థ. సర్దార్ జమలాపురం కేశరావు, వట్టికోట ఆళ్వార్ స్వామి, చాకలి ఐలమ్మ, భీంరెడ్డి నర్సింహారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బద్దం ఎల్లారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజీ, మగ్దూం మొహియొద్దీన్, షోయబుల్లాఖాన్, బండి యాదగిరి, దాశరథి కృష్ణమాచార్య, సుద్దాల హనుమంతు ఇంకా ఎందరో మహానుభావులు వారందరికీ శిరస్సువంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. జిల్లా అభ్యున్నతి కోసం కృషి చేద్దామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేత జిల్లా చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్ శ్రీనివాసరెడ్డి సుడా చైర్మన రవీందర్ రెడ్డి రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : చేర్యాల పట్టణ కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. చేర్యాల మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ రాజేశ్వర్ రావు, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ ఉల్లం పల్లి కరుణాకర్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేశారు.

నవ తెలంగాణ - సిద్దిపేట: తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు జాతీయ పతాకాన్ని ఎగరేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిల్ అండ్ కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించారు. నంగునూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి, మండల పరిషత్తు కార్యాలయం ఎదుట ఎంపీపీ జాప అరుణాదేవి, ఎమ్మార్వో కార్యాలయం ఎదుట తహశీల్దార్ అనిల్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.









ఏడోరోజు చెవిలో పూలతో నిరసన

నవ తెలంగాణ- దుబ్బాక

న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి కనీస వేతనంగా రూ. 26 వేలు చెల్లించాలని, టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ. 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.భాస్కర్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి వేతనాలు లక్షల్లో పెంచుకొని బడుగు,బలహీన వర్గాలకు చెందిన అంగన్వాడి ఉద్యోగుల వేతనాలు పెంచకపోవడం దుర్మార్గమని విమర్శించారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేస్తున్న సమ్మెలో భాగంగా 7 వ రోజైన ఆదివారం నాడు "చెవిలో పూలు పెట్టుకొని నిరసన" వ్యక్తం చేశారు.అంగన్వాడీల న్యాయపరమైన సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ గత ఏడు రోజులుగా రోజుకో తీరులో నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు.అంగన్వాడీలపై ప్రభుత్వం,అధికారుల వేధింపులు మానుకోవాలని ఎన్ని ఆటంకాలు సృష్టించిన యధావిధిగా సమ్మె కొనసాగుతుందని,గతంలో జరిగిన పోరాటాలను ప్రభుత్వం గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.సిఐటియు దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్,సాజీత్, అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి పద్మ బాబాయ్, భూలక్ష్మి, నసీమా, అంజమ్మ, జ్యోతి, విజయలక్ష్మి, సరస్వతి పాల్గొన్నారు.



అభివృద్ధి చేశాను.. మళ్లీ ఆశీర్వదించండి

- ముత్తన్నపేట నివేదన సభలో ఎమ్మెల్యే రసమయి విజ్ఞప్తి



నవతెలంగాణ-బెజ్జంకి

మెట్టప్రాంతమైన మండలాన్ని గోదారి నీళ్లతో సస్యశామలం చేశానని.. బురద రోడ్లతో దర్శనమిచ్చిన గ్రామీణ రోడ్లన్ని సీసీ రోడ్లతో,కుల,మహిళ సంఘాలు, నూతన గ్రామ పంచాయతీ భవనాలతో పాటు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషితో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, రానున్న ఎన్నికల్లో ప్రజలు మళ్లీ నన్ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విజ్ఞప్తి చేశారు. అదివారం మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామంలో సుమారు రూ.1.40 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన ముత్తన్నపేట ప్రగతి నివేదిక సభలో ఎమ్మెల్యే రసమయి మాట్లాడారు.గత ఉమ్మడి అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంధ్రపాలకుల చేతిలో తెలంగాణ రాష్ట్రంలోని బడుగుబలహీన వర్గాల ప్రజలెదుర్కొన్న కష్టాలను పాటల రూపంలో వెలుగులోకి తీసుకొచ్చి..తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి మానకొండూర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా ఎన్నికైయ్యానని..రసమయి నువ్వు చేశావని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలకు ఇదిగో ఇంత అభివృద్ధి చేశానని ధైర్యంతో సగర్వంగా చెబుతున్నానని..అభివృద్ధి చేశాను కాబట్టే ప్రజలు మళ్లీ ఓట్లేసి అభివృద్ధికి పట్టం కట్టాలని.. మళ్లీ ఆశీర్వదించమని అభ్యర్థిస్తున్నన్నారు. అనంతరం పలువురు లబ్దిదారులకు సీఎం రీలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామాభివృద్ధికి కృషిచేసిన ఎమ్మెల్యేను పంచాయతీ పాలకవర్గం,అంబేడ్కర్ యువజన సంఘం అధ్వర్యంలో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కవిత,ఏఎంసీ చైర్మన్ చంద్రకళ,ఎంపీడీఓ దమ్మని రాము,కో ఆప్షన్ సభ్యుడు మహిపాల్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీల ఫోరంల అధ్యక్షులు సంజీవ రెడ్డి, మహేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

రేపు ఖేడ్‌కు మంత్రి హరీశ్‌రావు రాక..



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మున్సిపాల్టిలో రేపు(మంగళ వారం) రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు పలు అభివృద్ధి కార్యక్ర మాల ప్రారంభోత్సవాలు చేపట్ట నున్నారని ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి తెలిపా రు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాటా ్లడుతూ.. మంత్రి కార్యక్ర మాలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీం దర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ రుబీనా నజీబ్, కౌన్సిలర్లు అభిషేక్ షేట్కార్, మాజిద్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, ఎంపీపీ తనయులు రమేష్ చౌహా న్, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ బాషిత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ యాదవ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, నాయకులు కొమ్ము శేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ స్కూల్‌లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నార్సింగి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (నార్సింగి) 2007-08 సం.లో పదవ తరగతి చదివిన విద్యార్థులు 15 సంవ త్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం నార్సింగి ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ ఆత్మీయ పలకరింపుల నడుమ విద్యార్థి దశ స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం వారితో పాటు విద్యనభ్యసించి మృతి చెందిన ము గ్గురు విద్యార్థులు, విద్యను నేర్పిన ఇద్దరు అధ్యాపకుల ఆత్మ శాంతి కోసం మౌనం పాటించారు. చిన్న పిల్లలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించి దీవెనలు తీసు కున్నారు. భవి ష్యత్తులో కూడా ఇలాగే సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించాలని మరోసారి నిర్వ హించే కార్యక్రమంలో సపరివారంగా రావాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు సుధాకర్, శివకుమార్, లక్ష్మణ్, బాపయ్య, ఉపాధ్యాయురాలు నర్మద, మంజుల అటెం డర్ ప్రసాద్, పూర్వవిద్యార్థులు ఇమ్రాన్, మల్లేశం, సద్దాం,మున్వర్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలి

నవతెలంగాణ-సదాశివపేట

పర్యావరణ రహితమైన మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు. సదాశివపేట పట్టణంలో గల స్థానిక గాంధీచౌక్ దగ్గర మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరు మట్టి గణపతిని ప్రతిష్టించి ఆరాధించాలన్నారు.

విశ్వకర్మలకు ఐదు గంటల భూమి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

విశ్వకర్మ జయంతి సందర్భ ంగా నియోజకవర్గంలోని విశ్వకర్మ సోదరులకు 5 గుంటల భూమిని కేటాయించి.. భవన నిర్మాణానికి రూ.5 లక్షలను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆదివారం మంజూరు చేశారు. అనంతరం పట్టణంలోని బస్ స్టేషన్ వద్ద రోడ్డు కూడలిలో తెలంగాణ అమరుడు శ్రీకాంత్‌చారి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చిన్న శివనూర్‌లో శ్రమదానం చేస్తున్న సర్పంచ్



నవతెలంగాణ-చేగుంట

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకో వాలని, తడి పొడి చెత్త లేని గ్రామ రహితంగా తీర్చిదిద్దుకోవాలని సర్పంచ్ కొటారి అశోక్ పేర్కొన్నారు. చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ కోటారి అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం జెండావిష్కరణ అనంతరం గ్రామంలో వీధులలో శ్రమ దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పాలకవర్గం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని భీంరావు పల్లి గ్రామానికి చెందిన గర్జన లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు సహకారం తో పార్టీ గ్రామ అధ్యక్షుడు బోయిని శ్రీశైలం ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోయినీ భూషణం, ఇప్పకింది నర్సింహులు, పార్టీ కార్యకర్తలు గజ్జెల బాబు, అశోక్, రాములు, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



నవతెలంగాణ-నార్సింగి

ఎంపిపి చిందం సబిత రవీందర్ మండల ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు పండుగ ను సామరస్యంగా, శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అందరూ మట్టి విగ్రహాలనే ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా యువకులకు మంచి భవిష్యత్తు ఉందని, ప్రభుత్వం విధించిన నియమాలను పాటించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి మంచి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

నార్లాపూర్‌లో స్వచ్ఛభారత్



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్ర మాన్ని సర్పంచ్ అమరసేనారెడ్డి ఆధ్వర్య ంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్లాపూర్ గ్రామం లో ప్రతి ఒక్కరూ తమ వార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఏలాంటి రోగాలు దరిచేరవన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం అక్టోబర్ 2వ తేది వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోకార్యదర్శి ప్రశాంత్ గౌడ్, చంద్రం, మధు, తదితరులు పాల్గొన్నారు

గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా స్వచ్ఛభారత్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



గ్రామ అభివృద్ధి పరిశుభ్రత లక్ష్యంగా యువత ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను చేపట్టారు. మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యువత ఆధ్వర్యంలో 282 వారాలుగా స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా యువత భవనం వద్ద పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. యువతతో పాటు సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి (బుల్లెట్ రాజు) గ్రామ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డిలో పాల్గొని స్వచ్ఛభారత్ చేపట్టారు. గ్రామ అభివృద్ధికి పరిశుభ్రతకు పాటుపడుతున్న నేచర్ ఐకాన్ యువతకు సర్పంచ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేచర్ ఐకాన్ యువత తదితరులు పాల్గొన్నారు

బీసీలకు చట్టసభల్లో 50శాతం ప్రాధాన్యనివ్వాలి



నవతెలంగాణ-సదాశివపేట

చట్ట సభల్లో బీసీల కు 50 శాతం కేటా యించి ప్రాధ న్యతనివ్వాలని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త బస్వరా జ్ పాటిల్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే సాధారణ ఎన్నికల్లో దేశంలోనే 58 శాతం ఉన్న బీసీలకు చట్టసభల్లో 50 శాతం అవకాశాలు కల్పించాలన్నారు. పార్టీలన్నింటికీ చిత్త శుద్ధి ఉంటే వెంటనే బీసీలకు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. తెలంగాణ ప్రజాశక్తి పార్టీ ఈ విధానానికి కట్టుబడి రాష్ట్రంలో 60శాతం పార్టీ టికెట్లు బీసీ, బడుగు బలహీన వర్గాలకు ఇవ్వడం జరుగుతుందన్నారు.

ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జోగిపేట

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సంద ర్భంగా జోగిపేటలో ప్రభుత్వాసుపత్రి రోగులకు బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు హనుమాన్ చౌరస్తాలో విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఆవి ష్కరణ చేశారు. జెడ్పీ మాజీ చైర్మన్ బాలయ్య, బీజేపీ సీనియర్ నాయకులు ప్రభా కర్ గౌడ్, ప్రభాతకుమార్, వెంకటరమణ, బాలరాజ్, నర సింహులు, నందకుమార్, ఖలీల్, ఆంజనే యులు యాదవ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ శివారులో ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం నర్సాపూర్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నర్సాపూర్ పట్టణంలో విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. శ్రీ విశ్వకర్మ భగవ ానుడిని రథంపై ఊరేగించారు. అటు తర్వాత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ విశ్వకర్మ యజ్ఞం నిర్వహించారు. ఈ ఉత్సవాలకు .ఎమ్మెల్యే మదన్ రెడ్డి హాజ రై శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయ ుకులు అశోక్ గౌడ్, నాయకులు పంబల బిక్షపతి, కుమ్మరి నాగేష్, కృపాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయ కులు జిల్లా ప్రధాన కార్యదర్శి కృపాచారి, అధ్యక్షులు నరేందర్ చారి, ఉపా ధ్యక్షులు కాళిదాస్ చారి, నాయకులు సదానంద చారి, దయా నంద చారి, మురళీధర్‌చారి, సుధాకర్ చారి, వెంకటేష్ చారి, నరేందర్ చారి, సదానంద చారి, దశరత్ చారి, లింగం చారి, శ్రీరాములుచారి, మహేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్ రూరల్/మనోహరాబాద్ : తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పోతురాజు పల్లిలో ఆదివారం విరాట్ శ్రీ విశ్వకర్మ జయంతి ఉత్సవాలు జిల్లా విశ్వకర్మ సంఘం ఉపాధ్యక్షులు సుగుణాల నారాయణ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహ ించారు. తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు సుగుణాల నారాయణ చారి పతాకావిష్కరణ చేశారు. చైర్మన్ మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి, యజ్ఞ యాగాదులను, అయన పంచముఖాల నుంచి ఉద్భవించిన ఈ మను, మయ , త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ బ్రహ్మలకు జయంతులుగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబరు 17న దేవశిల్పి విశ్వకర్మ పూజను నిర్వహిస్తారు. ఇవి ముఖ్యంగా కర్మాగారాలు, పారిశ్రామిక ప్రాంతాలలో తప్పకుండా జరుపుతారన్నారు. విశ్వకర్మలు హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడని, కృష్ణుడు పరిపా లించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని నిర్మించడంతోపాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారుచేశారని, దివ్య వడ్రంగి అని కూడా పిలువబడ్డాడని మెకానిక్స్, ఆర్కిటెక్చర్ లలో శాస్త్రమైన స్థపత్య వేదంతో ఘనత పొందాడని ఋగ్వే దంలో ప్రస్తావించారని పేర్కొన్నారు విశ్వకర్మలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారికి అన్ని విధాలుగా సహాయం చేస్తానని చైర్మన్ రవీంద్ర గౌడ్ తెలి పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పొంది రవీందర్ గౌడ్ సాదా వెంకటరములు శ్రీధర్ చారి అంజయ్య యాదవ్ మల్లేష్ యాదవ్ ఐలయ్య యాదవ్ దామోదర్ రెడ్డి, లాయర్ శ్రీనివాస్, ఇమ్మానియేల్ డేవిడ్, పాపిరెడ్డి, సుగుణాల నారా యణ చారి ఆరిపాక భూషణం చారి, సుగుణాల, ముత్యాల చారి, సుగుణాల బ్రహ్మచారి, శ్రీనివాస్ చారి, హరీష్ చారి, ఇతర విశ్వకర్మ సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట్ : విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వర్ణకార సంఘం నూతన భవనంలో ఉదయం నుంచి ప్రత్యేక హెూ మాలు, పూజలు,విశ్వకర్మ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్రపటాన్ని ఉంచి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు బాయికాడి నర్సింలు ప్రధాన కార్యదర్శి ఖాజీ పల్లి సంతోష్. గౌరవ సల హాదారులు అన్నారం సత్యనారాయణ బి శ్రీనివాస్ సంఘం బాధ్యులు అన్నారం మురళి, బాయ్ కాడి రామన్న,విశ్వంభర్, జలంధర్, నరసింహ చారి రాజు, గిరిబాబు నరేష్ అధిక సంఖ్యలో స్వర్ణకార సంఘం బాధ్యులు పాల్గొన్నారు.







కాంగ్రెస్ విజయభేరికి తరలిన పార్టీ శ్రేణులు









నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ బహిరంగ సభకు పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్ర శేఖర్ జెండా ఊపి ర్యాలీగా కార్యకర్తలను, వాహదా రులు తరలించారు. కాగా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం అని చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ గిరిధర్ రెడ్డి, ముల్తాని, శుక్లవర్ధన్ రెడ్డి ,నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : హైదరాబాదులోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన జయభేరి కార్యక్రమ ానికి ఆందోల్ నియోజకవర్గం జోగిపేట కేంద్రం నుంచి పార్టీ నాయకులు తరలి వెళ్లారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో సభకు బయల్దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో పార్టీ అధికా రంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, సురేష్, హరికృష్ణ గౌడ్, పార్టీ నాయకులు ప్రదీప్ గౌడ్, వెంకటే శం, ప్రవీణ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, శ్రీనివాస్, మధు, శ్రీధర్, భాస్కర్, సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ : కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు పుల్కల్ ఉమ్మడి మండలం నుంచి పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. రాబోయే ఎన్నికల్లో ఇటు తెలంగాణలో, అటు కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలం గాణ రాష్ట్రంలో జరుగు తు న్న అవినీతికి అడ్డుకట్ట వేసేం దుకు ఈ బహిరంగ సభ ఎం తగానో ఉపయోగపడు తుందన్నారు.వచ్చే ఎన్నికల్లో ఆందోల్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలా డుతుందని పార్టీ చౌటకూర్ మండలాధ్యక్షులు నత్తి దశరథ్ అన్నారు.

గుమ్మడిదల : తుక్కుగూడ విజయభేరీ భారీ బహిర ంగ సభకు మండల కేంద్రం నుంచి మండలా ధ్యక్షుడు పుట్ట నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల తో భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో పడమటి మహేష్ రెడ్డి, పోచుగారి మోహన్‌రెడ్డి, మదేటి బాల్రాజు, మల్లేష్, పడమటి చంద్రా రెడ్డి, చంద్రారెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, మలేశ్, వీరాస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామాధ్యక్షులు, కెఎస్‌జి యువసేన సభ్యులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

నవతెలంగాణ-నిజాంపేట

భారతదేశానికి స్వాతంత్రం 1947 ఆగష్టు 15 నాడు వస్తే, తెలంగాణ కు 1948-సెప్టెంబర్ 17 నాడు అప్పటి దేశ హెూమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య వల్ల స్వాతంత్రం వచ్చిందనీ బీజేపీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. ఆయన ఈ సందర్భంగా తెలంగాణ విమోచన జాతీయ జెండాను ఎగురవేస్తూ తెలంగాణ వచ్చి నాక అధికారికంగా జరిపిస్తామని చెప్పిన మాట తప్పిన కెసిఆర్ బీజేపీకి బయపడి, ఎలక్షన్ స్టెంట్ లో భాగంగా ఈసారి అధికారికంగా జరిపించడం జరిగింది. కానీ బీజేపీ ప్రతిసారి సెప్టెంబర్ 17 రోజున జండా ఎగరావేయడం జరుగుతుందన్నారు. ఈ సారి కూడా పార్టీ కార్యాలయం ముందు ఎగరవేయడం జరిగిందన్నారు. ప్రధాని మోడీ జన్మదినం పురస్కరించుకొని రోగులకు పండ్లు పంపిణీ చేయ ఎడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఉపాధ్యక్షులు ఎ. రాజిరెడ్డి, సెక్రటరీ శంకర్ యాదవ్, చంద్ర శేఖర్, సి ఓ కన్వీనర్ అశోక్, బూత్ అధ్యక్షులు ప్రశాంత్ రమేష్ నవీన్ మహేష్ గజం రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



నవతెలంగాణ-పటాన్‌చెరు

మట్టి వినాయకులను పూజించి పర్యావరణంను పరిరక్షిద్దామని బీఆర్ఎస్ నాయకులు ఎండి అబిద్ అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆది వారం మండలంలోని ముత్తంగి సాయి ప్రియ కాలనీలో వేయి వినాయక ప్రతిమలను కాలనీవాసులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అబిద్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించాలని ఉద్దేశంతో తన వంతుగా ప్రతి ఏటా కాలనీవాసులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. దీనితోపాటు ప్రతి ఏటా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల కనుగుణంగా సర్వ మతాల పండుగలను సోదరాభావంతో జరుపుతున్నా మ న్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాల వల్ల పర్యా వరణం విషతుల్యంగా మారి జీవన మనుగడే ప్రశ్నా ర్థకం గా అవు తుందన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుల ను పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమ ంలో బీఆర్ఎస్ నాయకులు మెరాజ్‌ఖాన్, పుణ్యవతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల ఆత్మగౌరవ రిలే దీక్షలు..

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో ముదిరాజ్ శ్రేణులు ఆదివారము ఆత్మగౌరవ రిలే దీక్షలు చేపట్టారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముది రాజ్‌కు మద్దతుగా తెలంగాణ విమోచన దినోత్సవ నేపథ్యంలో రిలే దీక్షను చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులకు సీట్ల కేటాయించే ప్రధాన లక్ష్యంగా ఈ దీక్షలు నిర్వహిస్తున్నట్టు వారు ప్రకటించారు. పటాన్చెరు నియోజకవర్గం నుంచి నీలం మధు ముదిరాజును గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా నీలం మధుకు మద్దతుగా పెద్ద ఎత్తున ఆత్మ గౌరవ రిలే దీక్షలు ఊపందుకున్నాయన్నారు. ముదిరాజు లకు ఐదు అసెంబ్లీ టికెట్లు పార్టీకేటాయించాలన్నారు. ఈ రిలే దీక్షలకు సంఘీభావం తెలిపిన బిజెపి నేతలు నర్సిం గరావు, గుమ్మడి రమేష్ బిఆర్ అంబేద్కర్ సంఘం శ్రేణులు



ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ మహేష్, జిన్నారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భాస్కర్,మాస్కూరి వెంకటేష్, సత్య నారాయణ,శ్రీశైలం, గణేష్,బిక్షపతి, అశోక్, పర్వతాలు, శీను, శంకర్,నీలం సత్యా నారాయణ, మోత కృష్ణ, మత్స్యశ ాఖ, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనిల్ V/S రాజిరెడ్డి వర్గీయుల్లో కుదరని సయోధ్య

ఎవరికి వారే జయభేరి సభకు పయనం





నవతెలంగాణ-హత్నూర

దేశ, రాష్ట్ర రాజకీయాల్లో ఓ పట్టు బిగించి ఎలాగైనా అధికార పగ్గాలు చేపట్టాలనే కుతూహలంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ అధిష్టా నానికి.. నాయకుల మధ్య తలెత్తుతున్న వర్గ విభేదాలు ఓ పెద్ద తలనొప్పిగా మారుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఆదివారం తుక్కుగూడలో నిర్వహి ంచిన జయభేరి సభకు హత్నూర మండలంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. కాగా గత కొన్ని రోజులుగా నర్సాపూర్ నియోజకవర్గం సీటుకై రేసులో ఉన్న గాలి అనిల్ కుమార్, ఆవుల రాజిరెడ్డిల మధ్య రాజుకున్న సెగలు పార్టీ కార్యకర్తలకు అంటుకున్నాయి. ఆదివారం ఎవరికీ వారే సభకు బయలు దేరడంతో స్థానికంగా చర్చనీయాంశమైంది. అదే గాకుండా ఇటీవల పార్టీ మండలాధ్యక్షుడి ఎంపికలో చోటు చేసుకున్న విభేదాల చాయలు ప్రత్యక్షంగా కనిపిం చాయి. ఓ వైపు రాజిరెడ్డి వర్గీయులు,మరో వైపు గాలి అనిల్ కుమార్ వర్గీయులు ఎవరికి వారే సభకు సమా యత్త మయ్యారు. సభకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన వాహనాలను సైతం చెరో సగం సిద్ధం చేశారు. ఎవరి కార్యకర్తలను వారు వేరు వేరుగా తరలించారు. నూత నంగా ఎంపికైన పార్టీ మండల అధ్యక్షుడు స్థానికంగా లేకపోగా ఇదివరకు పని చేసిన మాజీ అధ్యక్షుడు ఆధ్వర్యంలోనే సభకు తరలి వెళ్లారు. ఇప్పుడిప్పుడే ప్రజల్లో మంచి ఆదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీకి పార్టీ వర్గీయుల్లో ఏర్పడుతున్న చీలికలు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చేదిద్దాలని రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ గ్రామ సర్పంచ్ చిట్కుల్ మైపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన మనోహరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో తెలంగాణ జాతీయ సమైఖ్య దినోత్సవం సందర్భంగా మనోహరాబాద్ గ్రామ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు. అదేవిధంగా స్వచ్ఛత ఈసేవపై అవగాహన కల్పించి శ్రమదానం చేస్తూ రోడ్లను చీపురులతో ఊడుస్తూ శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లతా వెంకటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్, వార్డు సభ్యులు రామ్ రెడ్డి హుమేరాలైక్ నవీత దశరథ, జయమ్మ, బిక్షపతి ప్యాక్స్ డైరెక్టర్ జావేద్ పాషా మండల రజక సంఘం అధ్యక్షులు రవికుమార్ ఆత్మ కమిటీ డైరెక్టర్ రేణుక మహేందర్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం నరసింహులు బీఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి రావెల్లి కృష్ణ వెంకట్ గౌడ్ మధుసుదన్ రవియాదవ్, మల్లేష్, నవీన్ నర్సింలు సాయిబాబా మహిపాల్ గౌడ్ మోయిస్ పటేల్ శ్రీనివాస్ నితిన్ రెడ్డి సందీప్ రెడ్డి వెంకట్ రెడ్డి, నరేష్ మహేష్ ఐకెపి మహిళలు అనసూయ దేవి దీప అషా వర్కర్లు అంగన్వాడీ మహిళలు గ్రామ పంచాయతీ కార్యదర్శి రూప గౌడ్ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

మిలాద్ కమిటీ అధ్యక్షుడిగా ఖీజర్ యాపై ఎన్నిక



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మిలాద్ కమి టీ అధ్యక్షుడిగా ఖీజర్ యాపై ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్టు నిర్వాహకులు తెలిపారు. స్థానిక పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జహీరాబాద్ మిలాద్ కమిట ీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిలాద్ కమి టీ అధ్యక్షుడిగా ఖీజర్ యాపై, ప్రధాన కార్యదర్శిగా మహ మ్మద్ సలీం హుస్సేన్‌ను ఎన్నుకున్నారు. అనంతరం అధ్య క్షుడు, ప్రధాన కార్యదర్శి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా బాబా ఖాద్రి, సహాయ కార్య దర్శిగా రిజ్వా న్ ఖాద్రి, ట్రెజరర్ తాజుద్దీన్, న్యాయ సలహా దారుడిగా షే క్ వహీద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా యూసఫ్, సోఫీ, మెంబర్లుగా ముంతాజ్ హైమద్, ముస్తహీన్, నాయీమ్, ఖాజా,ఖాజా పటేల్, అజీమ్, హఫీజ్ ఇర్ఫాన్ ఎన్నికయ్యారు.



ఎంపీడీవోకు సన్మానం

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో జగదీశ్వర్ చారిని మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రాజేందర్, ఏపీవో శ్రీనివాస్, చల్మెడ ఎంపీటీసీ బాల్రెడ్డి, నందిగామ ఎంపీటీసీ సురేష్ కుమార్, నిజాంపేట సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు, ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి రంజిత్ గౌడ్, ఉప సర్పంచ్ బాబు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ధరావత్ రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడు కలను నిర్వహించారు. సందర్భంగా స్థానికంగా గల అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ స్టూడెంట్స్ పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులు సాయమొల్ల విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరిత సురేందర్‌గౌడ్, కాంగ్రెస్ మండ ల ఉపాధ్యక్షులు రాజుగౌడ్, వార్డు సభ్యులు రాజు సింగ్, కుమార్, డీలర్ మల్లేష్ ముదిరాజ్, యువ కులు రాజు, అనిల్ గౌడ్, కిట్టు, సాయి, కారోబార్ నర్సింగరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మండల కేంద్రమైన జిన్నారంలో తెలంగాణ విమోచన దినోత్సవం 'నిజాం విముక్త పోరాట అమృతమ హెూత్సవాల ఉత్సవ సమితి' ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఉత్సవ సమితి అధ్యక్షుడు ఆనంద్ ఆధ్వ ర్యంలో జెండా ఆవిష్కరించారు. నాటి తెలం గాణ చరిత్ర నేటి తరానికి తెలియాల్సి ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో ఉపా ధ్యక్షుడు బ్రమేందర్, ప్రధాన కార్యదర్శి టెంట్ శ్రీనివాస్ యాదవ్, సభ్యులు మున్ని నర్సింహా, అశోక్, శ్రీకాంత్, లక్ష్మణ్, ఫణిభూషణ్,నాయకులు ప్రతా ప్‌రెడ్డి, రాజిరెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు